TIMES OF VARTHA (24-04-2025)MADKAMA_times of varha main (13-2).qxd 4/24/2025 6:49 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ గురువారం, 24 - ఏప్రిల్ - 2025 సంపుటి : 16 సంచిక : 267 పేజీలు 11 వెల : 6/-


## 'పాక్‌కు 'పంచ్'..

# ఆ దేశ పౌరులకు వీసాలు రద్దు

- 1960 నాటి సింధు జలాల ఒప్పందం అమలును నిలిపేసిన భారత్
- వాఘా-అట్టారీ సరిహద్దు చెక్ పోస్ట్ తక్షణం మూసివేత
- సార్క్ వీసా మినహాయింపు కింద పాకిస్థానీలకు భారత్‌లోకి ప్రవేశం నిషిద్ధం..
- ఈ వీసాపై వచ్చిన పాకిస్థానీలు 48 గంటల్లోగా వెళ్లిపోవాలి
- భారత్‌లోని పాక్ హైకమిషన్‌లో సలహాదారుల గుర్తింపు రద్దు
- ఉగ్రదాడి నేపథ్యంలో ప్రధాని మోదీ నేతృత్వంలో సీసీఎస్ భేటీ
- నేడు అఖిల పక్ష సమావేశం నిర్వహించాలని భేటీలో నిర్ణయం

మిగతా 11లో..



**న్యూఢిల్లీ:** కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రదాడిని భారత ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. దాడి వెనుక ఉన్న పాకిస్థాన్‌తో సంబంధాలపై అత్యంత కఠిన నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్ దాహార్తిని తీర్చే సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసేసింది. వాఘా-అట్టారీ సరిహద్దును తక్షణం మూసివేసింది. పాక్ జాతీయులకు భారత్‌లోకి ప్రవేశాన్ని నిషేధించడంతోసహా మరిన్ని కీలక నిర్ణయాలను తీసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆయన నివాసంలో బుధవారం సాయంత్రం 'భద్రతపై క్యాబినెట్ కమిటీ (సీసీఎస్)' సమావేశమైంది. ఉగ్రదాడిని తీవ్రపదజాలంతో ఖండించింది. దాడిలో మృతి చెందినవారి కుటుంబాలకు సానుభూతి తెలిపింది. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. పహల్గాంలో పర్యటించి వచ్చిన కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా.. అక్కడి పరిస్థితి గురించి భేటీలో వివరించారు. ఈ దాడికి పాల్పడినవారిని,

# 16 నెలల్లో 2,44,962 కోట్లు

- రాష్ట్ర ప్రభుత్వం సాధించిన పెట్టుబడులు
- ఈ ఒప్పందాలతో 80,500 ఉద్యోగాలు
- తాజాగా సీఎం రేవంత్ జపాన్ పర్యటనలో 12,600 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు
- జపాన్ నుంచి హైదరాబాద్ చేరుకున్న సీఎం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లో దాదాపు రూ.2,44,962 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఈ మేరకు వివిధ దేశాలకు చెందిన కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాయి. ఆ ఒప్పందాలతో ప్రత్యక్షంగా, పరోక్షంగా కలిపి సుమారు 80,500 ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి రానున్నాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, పారిశ్రామిక అనుకూల పరిస్థితులపై సీఎం రేవంత్ దిగ్గజ కంపెనీలకు వివరిస్తున్నారు. గత ఏడాది జనవరిలో స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో రాష్ట్ర ప్రభుత్వం రూ.40 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించగా.. ఈ ఏడాది దావోస్ సదస్సులో గతంకంటే మూడు రెట్లు అధికంగా రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. తద్వారా 50 వేల ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. అమెరికా, దక్షిణ కొరియా, సింగపూర్ పర్యటనల్లో భాగంగా రూ.14,900 కోట్ల మేర పెట్టుబడులను సాధించారు. తాజాగా జపాన్ పర్యటనలో రూ.12,600 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకోగా 30,500 ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా, సీఎం రేవంత్ జపాన్ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని బుధవారం రాత్రి హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్, ఎమ్మెల్యేలు ప్రకాష గౌడ్, వీర్లపల్లి శంకర్, టీ రామ్మోహన్‌రెడ్డి తదితరులు సీఎంకు స్వాగతం పలికారు.

మిగతా 11లో..

## ప్రశాంతంగా ఎంఎల్సీ పోలింగ్



హైదరాబాద్ స్థానిక సం స్థల ఎమ్మెల్సీ స్థానానికి బుధవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఎన్నికల రిటర్నింగ్ అ ధికారి అనురాగ్ జయంతి తెలిపారు. ఉదయం 8 గం .ల నుండి సా. 4 గం.ల వరకు పోలింగ్ నిర్వహించగా, మధ్యాహ్నం 2 గంటల వరకే 78.57 శాతం ఓట్లు పో ల్ అయ్యాయని తెలిపారు. జీహెచ్ఎంసీ ప్రధాన కా ర్యాలయంలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేం ద్రాల్లో మొత్తం ఓటర్లు 112 మందిలో 88మంది ఓట ర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.మొత్తం 112 ఓటర్లలో ఎక్స్ అఫిషియో మెంబర్‌లు 31 కాగా, అందులో 22 మంది ఓటు హక్కును వినియోగించుకు న్నారు. 81 మంది కార్పొరేటర్ల లో 66 మంది ఓటు హ క్కు వినియోగించుకున్నారు.' ఉదయం 8 గంటల నుం డి 10 గంటల వరకు 37.51 శాతం పోలింగ్ నమోదు కాగా, మధ్యాహ్నం 12 గంటల వరకు 77.68 శాతం, మధ్యాహ్నం 2 గంటల వరకు 78.57 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. సా. 4 గం.ల వరకు 78.57 శా తం పోలింగ్ జరిగిందని తెలిపారు. ఎన్నికల పరిశీలకులు సురేంద్ర మోహన్ రిటర్నింగ్ అధికారితో కలిసి పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను రిసెప్షన్ సెంటర్ కు బందోబస్తు మధ్య తీసుకువచ్చారు. వాటిని స్ట్రాంగ్ రూంలో భద్రపరిచారు. స్ట్రాంగ్ రూం వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ నెల 25న ఉద్యం 8 గం.లకు ఓట్ల లెక్కింపు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని పన్వర్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని రిటర్నింగ్ అధికారి వెల్లడించారు.

## త్వరలో టిపిసిసి పూర్తిస్థాయి కార్యవర్గం

11లో..

# టిపిసిసి ప్రక్షాళన

- ఫోకస్ పెట్టిన అధిష్ఠానం గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు
- అన్ని కార్యవర్గాల కూర్పు చేపట్టేందుకు రంగం సిద్ధం
- పరిశీలకులకు మూడుదశల్లో టాస్క్
- పార్టీ మండల అధ్యక్షుడి ఎంపికకు ఐదు పేర్లు, బ్లాక్ కాంగ్రెస్ పదవికి ముగ్గురి పేర్లను ఇవ్వాలి
- ఏప్రిల్ 25 నుంచి 30వరకు జిల్లా స్థాయి సమావేశాలు
- మే 4నుంచి 10 వరకు అసెంబ్లీ, బ్లాక్ లెవల్ మీటింగ్ మే 13 నుంచి 20 వరకు మండల స్థాయి సమావేశాలు..

### జిల్లాకు ఇద్దరు పరిశీలకుల కేటాయింపు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో టిపిసిసి పూర్తి స్థాయిలో ప్రక్షాళన దిశగా ఆ పార్టీ అధిష్టానం ఫోకస్ పెట్టింది. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని కా ర్యవర్గాల కూర్పును చేపట్టేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ నేపథ్యంలోనే గాంధీభవన్‌లో బుధవారం రాష్ట్ర పరిశీలకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పరిశీలకులకు మూడుదశల్లో టిపిసిసి టాస్క్‌ను నిర్దేశించింది. ఏప్రి ల్ 25 నుంచి 30 తేదీ వరకు జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించాలని టిపిసిసి ఆదేశించింది. ఈ సందర్భంగా పార్టీ ప్రక్షాళనకు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పరిశీలకులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా సమావేశాలకు బ్లాక్, మండల అధ్యక్షులు, ఎంపి, ఎమ్మెల్యేలు, ఎ మ్మెల్సీలు, పోటీ చేసిన అభ్యర్థులు, ఏఐసిసి, పిసిసి ఆఫీస్ బేరర్లు, జిల్లా స్థాయి సీనియర్ నాయకులను ఆహ్వానించాలని ఆమె సూచించారు. దీంతోపాటు అసెంబ్లీ, బ్లాక్ లెవెల్ మీటింగ్స్ నిర్వహించడం, మండల మీటింగ్స్ ఏర్పాటు చేయాలని ఆమె ఆదేశించారు. జిల్లాకు ఇద్దరు పరిశీలకులను కేటాయించాలని ఆమె నిర్ణయించారు. మొత్తం 70 మంది పరిశీలకులకు ఆహ్వానం పంపించాలని ఆమె సూచించారు. ఈ సమావేశానికి ఆలస్యంగా వచ్చిన వాళ్లతో పాటు గైర్హాజరైన వారిని పరిశీలకులుగా తొలగించాలని మీనాక్షి నటరాజన్ ఆదేశించారు.



### గైర్హాజరైన వారిని తొలగించాలని ఆదేశం

దీంతోపాటు ఈ సమావేశానికి ఆలస్యంగా వచ్చిన పరిశీలకులను తొలగిస్తూ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ నిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా ఈ సమావేశానికి హాజరుకాని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో పాటు మరో ఐదుగురు నేతలను పరిశీలకులుగా తొలగి స్తూ మీనాక్షి నటరాజన్ ఆదేశాలు జారీ చేశారు. మొత్తం 70 మంది పరిశీలకులకు ఈ సమావేశానికి ఆహ్వానం అందగా కొందరు గైర్హాజరయ్యారు. ఈ నేపథ్యంలోనే గైర్హాజరైన వారిని తొలగించాలని ఆమె ఆదేశించారు.

### 2017 నుంచి పార్టీలో ఉన్న వాళ్లకే కమిటీలో చోటు

2017 నుంచి పార్టీలో ఉన్న వాళ్లకే కమిటీలో చోటు ఉండే లా చూడాలని ఆమె స్పష్టం చేశారు. ప్రతి జిల్లాకు ఇద్దరు పరిశీలకులు ఉ ండాలని ఆమె ఆదేశించారు. పార్టీలో మ హిళల ప్రాతినిధ్యం పెరగాలని ఆమె సూచించారు. పార్టీ మండల

# ప్రజల గొంతుక బిఆర్ఎస్

- ఉద్యమమైనా..పాలననైనా, ప్రతిపక్షమైనా ఒక్క గులాబీకే సాధ్యం
- రజతోత్సవ సభరాజకీయ లబ్ధి కోసం కాదు
- పార్టీఆవిర్భవించి 25ఏళ్లు పూర్తవుతున్న మహోన్నత నేపథ్యంలో జరుగుతున్న సభ
- పల్లె పల్లె కదిలి రావాలి..సభ చరిత్రలో నిలిచిపోవాలి
- 10లక్షల మందికి అన్ని ఏర్పాట్లు చేశాం
- సభ ఏర్పాట్ల పరిశీలన అనంతరం బిఆర్ఎస్ పార్టీ అగ్రనేత కెటిఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

చరిత్రలో ఎన్నో పార్టీ లు పుట్టుకొచ్చి కాలగర్భంలో కలిసిపోయినా ఒక్క బిఆర్ఎస్ పార్టీ ప్రజల కోసం నిలబడి ప్రజా గొం తుకగా నిలిచిందని మాజీ మంత్రి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు అన్నారు. వరంగల్ ఉ మ్మడి జిల్లా, హన్మకొండ ఎల్కతుర్తిలో పార్టీ రజతోత్సవ బహిరంగ సభ ఏర్పాట్లను ఆయన బుధవా రం పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. అ నంతరం ముందుగా జమ్ము కాశ్మీర్‌లో ఉ గ్రవాదు ల చేతలో హతమైన భారతీయులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈసందర్భంగా ఆ యన మాట్లాడుతూ.. ఇది ఏ రాజకీయ లబ్ధి కోస మో చేస్తున్నటువంటి సభ కాదన్నారు. టిఆర్ఎస్ (బిఆర్ఎస్) స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చే సుకున్న సందర్భంగా జరుగుతున్న సభ అని అ న్నారు. దేశ చరిత్రలో ఎన్నో పార్టీలు పుట్టుకు వచ్చి కనుమరుగై పోయాయని అన్నారు. చివరి దాకా నిలబడింది రెండు పార్టీలు మాత్రమేనని అన్నారు. ఒకటి దివంగత ఎన్టీ రామారావు స్థాపించిన టిడి పి, మరో పార్టీ కెసిఆర్ స్థాపించిన బిఆర్ఎస్ పార్టీ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా కం ఠక పాలన చేస్తుంటే ఎదిరించి పోరాడే శక్తి ఒక్క బిఆర్ఎస్‌కే ఉందన్నారు. బిజెపి, కాంగ్రెస్ ఒక్కటేనని, ఆ రెండు పార్టీలు అనుకొని పనిచేస్తున్నాయ న్నారు. మూసీ ప్రాజెక్టుతో దాని పరివాహక ప్రాం త ప్రజలు ఇబ్బందులు పడుతున్నా బిజెపి నేతలకు వారి బాధలు పట్టకపోగా కాంగ్రెస్‌కు వంత పాడుతున్నారన్నారు. మూసీ, హెచ్‌యుసి, హైడ్రా లాం టి పనులతో ప్రభుత్వం రాష్ట్రాన్ని లూటీ చేస్తూ విధ్వంసం చేస్తోందని ఆరోపించారు. ఈ అరాచకంపై ప్రశ్నించే పార్టీ ఏదైనా ఉందా అంటే అది ఒక్క తమ పార్టీయేనని అన్నారు. ప్రజా



సమస్యలపై నేడు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న పార్టీ బిఆర్ఎస్ అన్నారు. రజతోత్సవ బహిరంగ సభకు కొద్ది రోజుల సమయం ఉందని, పల్లె పల్లె కదిలి లక్షలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రజతోత్సవ సభకు రాష్ట్ర నలుమూల నుంచి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ సౌకర్యం హన్మకొండ వైపు నుంచి వాహనాలు సురావైన్స్ వైపు, హుజురాబాద్ వైపు నుంచి వచ్చే వాహనాలు ఎమ్మార్వో కార్యాలయం వైపు, సిద్దిపేట నుంచి వచ్చే వాహనాలు ఇంద్రనగర్‌లో మూడుచోట్ల కలిపి సుమారుగా 800 ఎకరాల్లో పార్కింగ్ సౌకర్యం కల్పించామని చెప్పారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో సభకు వచ్చే జనాలు సేద తీరడం కోసం పది లక్షల వాటర్ బాటిల్స్, పది లక్షల మజ్జిగ ప్యాకెట్లను అవసరమనుకుంటే ఇంకెక్కువనైనా సమకూర్చే విధంగా ఏర్పాట్లు చేసుకున్నామన్నారు. వేదిక చుట్టుపక్కల 10 నుండి 20 చోట్ల 100 పడకలతో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని, 15 ఎమర్జెన్సీ అంబులెన్స్ ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
24-04-2025


## పదోన్నతి పొందిన పోలీస్ అధికారికి ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని బెల్లంపల్లి రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తూ, ఎస్ఐ గా పదోన్నతి పొందిన ఎస్డి మజారుద్దీన్ ను బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జలుద్దీన్, పోలీస్ అధికారులు ఘనంగా సన్మానించారు. బుధవారం బెల్లంపల్లి పట్టణంలోని సిఐ కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమం సిఐ సయ్యద్ అఫ్జలుద్దీన్ ఎస్ఐ గా పదోన్నతి పొందిన మజారుద్దీన్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిఐ అఫ్జలుద్దీన్ మాట్లాడుతూ, నియమ నిబంధనలతో పోలీస్ విభాగంలో ఉద్యోగం చేస్తూ, నేడు ఎస్ఐగా పదోన్నతి పొందడం మజారుద్దీన్ పనితనానికి, అతని మంచితనానికి గుర్తింపు అని తెలిపారు. పోలీస్ ఉద్యోగం సవాళ్లతో కూడుకున్నదని, ఈ స్థాయికి మజారుద్దీన్ చేరుకోవడం గర్వకారణమన్నారు. భవిష్యత్తులో మరిన్ని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాళ్లగురజాల ఎస్ఐ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంతో భూసమస్యల పరిష్కారం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరిచిన అంశాలు, హక్కులతో భూసమస్యలు పరిష్కరించబడతాయని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మండలంలోని సండ్రోన్ పల్లి వద్ద గల రైతు వేదికలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె అనిత, మండల తహశీల్దార్ సతీష్ కుమార్, మండల ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్, పట్టణ మున్సిపల్ కమీషనర్ తుంగపిండి రాజలింగు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంతో భూ సమస్యలను పరిష్కరించడం జరుగు తుందని, చట్టంలోని ప్రతి అంశాన్ని, ప్రతి హక్కును ప్రతి రైతు పూర్తిగా తెలుసుకోవాలని తెలిపారు. ఈ చట్టంలో హక్కులు, రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని,రిజిస్ట్రేషన్,ముటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం జరుగు తుందన్నారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూ సమస్యల పరిష్కారానికి అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, భూధార్ కార్డుల జారీ,ఇంటి స్థలాలకు,ఆబాది,వ్యవ సాయేతర భూములకు హక్కుల రికార్డు,రైతులకు ఉచిత న్యాయ సహాయం,గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణతో పాటు మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వం, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వర్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అవకాశం వంటి అంశాలను పొందుపర్చడం జరిగిందని వివరించారు. భూభారతి నూతన ఆర్ ఓ ఆర్ చట్టంపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఏప్రిల్ 30 వరకు జిల్లాలోని అన్ని మండలాలలో సదస్సులు నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ఇందు కొరకు కార్యచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేసిన మండలంలో జూన్ 2 వరకు సమస్యలు పరిష్కరించి, మిగిలిన మండలాలలోని సమస్యలను గుర్తించి, ఆగస్టు 15 లోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, సర్వే ప్రక్రియలో సంబంధిత సర్వేయర్లు, ఇతర అధికారుల నియామకంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గ్రామస్థాయిలోని సమస్యలపై పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని, రైతులకు పట్టాభూమి, లావుని పట్టా, ఇతర రకాల భూములకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వ ఆదేశాలు, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, టైటిల్, పొసెషన్ సంబంధిత సమస్యలు, కోర్టులో కొనసాగుతున్న కేసులను మినహాయించి, మిగిలిన వాటిని పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. అనంతరం మండలంలోని సారంగపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతు సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతుల వద్ద నుండి నాణ్యమైన వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఓఆర్ఎస్, గోనె సంచులు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి, మద్దతు ధర పొందాలని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందన్నారు. తదనంతరం గ్రామంలో పొలాలలో వరి కోత ప్రక్రియను పరిశీలించారు. వరి కోత సమయంలో హార్వెస్టర్ పంకా వేగం 19గా నిర్వహించాలని, పంట పూర్తిగా కోత దశకు వచ్చిన తరువాత మాత్రమే కోయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భూభారతి ఆర్ఓఆర్ చట్టం లోపాలను సవరించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన భూభారతి ఆర్ఓఆర్ చట్టంలోని లోపాలను సవరించి, రైతులకు మేలు చేసే విధంగా చూడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. జిల్లాలోని కాసీపేట మండలం ముత్యంపల్లి గ్రామంలోని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ, మొన్నటివరకు ధరణితో రైతుల భూ సమస్యలన్నింటికీ పరిష్కారం చేసుకోవచ్చునని, ధరణి మంచిదని చెప్పిన వారే నేడు ధరణి వల్ల భూ సమస్యలు పెరగాయని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పుడు భూభారతి ఆర్ఓఆర్ చట్టం మంచిదని చెప్పిన వారే రేపు మళ్లీ ఉపయోగం లేదని చెప్పడం జరుగుతుంది కావచ్చునని అభిప్రాయం వ్యక్తం చేశారు. భూభారతిలో భూ సమస్యల పరిష్కారంలో అనేక లోపాలు ఉన్నాయని తెలిపారు. వారసత్వ భూమిని వారసులు పంచుకొని, పట్టా కోసం దరఖాస్తు చేసుకుంటే, ఒక ఎకరానికి 2500 రూపాయలు ఫీజు చెల్లించాలని, అదేవిధంగా అధికారుల తప్పిదాల మూలంగా పట్టాలలో తప్పులు సరిచేసుకోవడం కోసం రైతులు ఫీజు కింద 1600 రూపాయలు కట్టవలసి వస్తుందని, ఎవరో చేసిన తప్పులకు రైతులు నష్టపోవడం ఎందుకని ప్రశ్నించారు. సీలింగ్ చట్టంతో భూములు పొందిన చిన్న, సన్నకారు రైతులు, ధరణి పేరుతో గత ప్రభుత్వం కాస్తు కాలం రద్దు చేయడంతో భూములు కోల్పోవడం జరిగిందన్నారు. 38/ఇ భూములకు దిక్కు లేకుండా పోయిందని, భూస్వాములే మరల సీలింగ్ భూములకు యజమానులుగా మారారని ఆరోపించారు. భూభారతి ఆర్ఓఆర్ చట్టంలోని లోపాలను సరి చేయకుంటే మరో ధరణిగా మిగిలిపోయి, రైతుల భూములకు రక్షణ లేకుండా పోతుందని తెలిపారు.

## తీవ్ర కాలేయ వ్యాధి ఉన్న కార్మికులకు ప్రత్యేక సెలవు..

### ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి యాజమాన్యం

### గతంలో ఉన్న ఏడు వ్యాధులకు అదనంగా కాలేయ వ్యాధి చేరిక

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

తీవ్ర కాలేయ వ్యాధి (లివర్ సిరోసిస్) బారిన పడి బాధపడుతున్న సింగరేణి కార్మికులకు 50 శాతం వేతనంతో ప్రత్యేక సెలవు మంజూరు చేయనున్నట్లు సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ ఆదేశం మేరకు జిఎం పర్సనల్ (ఐఆర్ అండ్ పియం) బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఇప్పటి వరకు ఈ వెసులుబాటును ఏడు తీవ్ర వ్యాధులకు మాత్రమే వర్తింప చేస్తున్నారు. గుండె జబ్బు, క్షయ, క్యాన్సర్, కుష్టు, పక్షవాతం, మూత్ర కోశ వ్యాధులు, ఎయిడ్స్, మెదడు వ్యాధులుకు ఈ ప్రత్యేక సెలవులు ఇస్తున్నారు. కాగా ఇటీవల కోలిండియా స్థాయిలో జరిగిన ఎన్సీడబ్ల్యూఏ 11వ వేతన ఒప్పందంలో లివర్ సిరోసిస్ (తీవ్ర కాలేయ వ్యాధి) బాధితులకు సైతం ప్రత్యేక సెలవులు వర్తింపచేయాలని నిర్ణయించడంతో సింగరేణి యాజమాన్యం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. తీవ్ర కాలేయ వ్యాధికి గురైన కార్మికునికి స్పెషల్ లీవు మంజూరు చేయవచ్చునని, వ్యాధి నయమై, విధులకు ఫిట్ అయ్యేంతవరకు అతనికి 50 శాతం వేతన మొత్తం (బేసిక్ పే, వీడిఏ, ఎస్డిఏ లో 50 శాతం) చెల్లించవచ్చని ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## ఇంటర్ పరీక్షలలో సింగరేణి విజయ దుందుభి

### అత్యుత్తమ ఫలితాలు సాధించిన సింగరేణి మహిళా జూనియర్ కళాశాల

### అభినందనలు తెలిపిన సింగరేణి సిఎండి ఎన్ బలరామ్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కొత్తగూడెం లోని సింగరేణి మహిళా జూనియర్ కళాశాల విజయ దుందుభి మోగించింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో రాష్ట్ర ఉత్తీర్ణత శాతం 71.37 కాగా ఈ కళాశాల 81 శాతం సాధించింది. అదేవిధంగా ఇంటర్ ప్రథమ సంవత్సరం రాష్ట్ర ఉత్తీర్ణత శాతం 66.89 కాగా ఈ కళాశాల 73.07 శాతం సాధించి, తన ప్రతిభను చాటింది. ఇంటర్ ద్వితీయ లో కళాశాల విద్యార్థిని హాసిని 1000 మార్కులకు 992 మార్కులు సాధించి, కళాశాలలో సరికొత్త రికార్డు నెలకొల్పడంతో పాటు రాష్ట్రస్థాయి ర్యాంకర్ గా నిలిచింది. అదేవిధంగా జూనియర్ హెచ్ఈసి విద్యార్థిని షేక్ అయిషా ఫర్హాత్ 500 మార్కులకు 489 సాధించి, రాష్ట్రస్థాయిలో టాపర్ ల సరసన నిలిచింది. జూనియర్ ఎంఈసి విద్యార్థిని సోనాలి బజాజ్ 487 మార్కులతో రాష్ట్రస్థాయి టాపర్ లలో ఒకరుగా నిలిచింది. బైపిసి నుండి ఐశ్వర్య 431/440, ఎంపిసి నుండి జే రేణుశ్రీ 460/470, సిఇసి నుండి షేక్ నశ్రీన్ సుల్తానా 459/500 సాధించి అగ్రభాగాన నిలిచారు. సింగరేణి మహిళా జూనియర్ కళాశాల రాష్ట్రస్థాయి సగటు ఉత్తీర్ణత కన్నా ఎక్కువ ఉత్తీర్ణత సాధించడమే కాక పలువురు విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడంపై సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ తన హర్షం ప్రకటిస్తూ, అభినందనలు తెలిపారు. ఇదే విధంగా ఇకపై సైతం ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈసందర్భంగా సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్ మాట్లాడుతూ, సిఎండి ఎన్ బలరామ్ ఇచ్చిన స్ఫూర్తితో, సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు, సింగరేణి పిపి అండ్ పా డైరెక్టర్ కే వెంకటేశ్వర్లు సహకారంతో కళాశాల బోధన సిబ్బంది, విద్యార్థుల కృషి ఫలితంగా ఉత్తమ ఫలితాలు సాధించామని, ఇకపై సైతం మెరుగైన ఫలితాలు సాధిస్తామన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మే 20న అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని, ఈ సమ్మె లో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని, జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని చార్వాక హాల్లో సిఐటియు నాయకుడు మహేందర్ అధ్యక్షతన మంచిర్యాల పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక కార్మిక సంఘం సిఐటియు అని తెలిపారు. కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులను పూర్తిగా కాలరాస్తుందని ఆరోపించారు. పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు అనుకూలంగా లేబర్ కోడ్ లను తెచ్చి, అమలు చేయాలని బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అధికారంలోకి రాకముందు అనేక హామీలు ఇచ్చి, సంవత్సరం గడుస్తున్న హామీలు అమలు చేయడం లేదని ఆరోపించారు. దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా ఏప్రిల్ 27న మంచిర్యాల పట్టణంలోని ఐఎఫ్టియు కార్యాలయంలో జిల్లా సదస్సు నిర్వహించడం జరుగుతుందని, ఈ సదస్సుకు సిఐటియు అఖిల భారత కోశాధికారి సాయిబాబా, రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు హాజరవుతున్నారు. సమావేశం అనంతరం సిఐటియు మంచిర్యాల పట్టణ నూతన కమిటీని అనుకున్నారు. పట్టణ నూతన కార్యదర్శిగా దాసరి రాజేశ్వరి, సభ్యులుగా మహేందర్, మౌలాలి, పద్మ, వరలక్ష్మి, రాజ్ కుమార్, అనిల్, శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం సిఐటియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడి చిన్నారులచే బడిబాట కరపత్రాలు ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని నెన్నల మండలం గంగారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం అంగన్వాడి చిన్నారులచే బడిబాట కార్యక్రమం కరపత్రాలను విడుదల చేశారు. బుధవారం పాఠశాల ఆవరణంలో విద్యార్థుల పేరెంట్స్ సమావేశం నిర్వహించి, 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు వివరించి ప్రోగ్రెస్ కార్డ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఐదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేసి, అభినందించారు.అనంతరం వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలో విద్యార్థుల నమోదు కోసం చేపట్టిన బలి బాట కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను అంగన్వాడి చిన్నారులచే ఆవిష్కరించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయిబాబు, ఉపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ, ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులందరూ భవిష్యత్తులో ఉన్నత చదువులు అభ్యసించి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. వేసవి సెలవుల్లో విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సలహాలు సూచనలు అందజేశారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా తల్లిదండ్రులు అందరి సహకారం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అర్హులకు రాజీవ్ యువ వికాసం పథకం వర్తింపజేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హులైన లబ్ధిదారులకు పథకం ఫలాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజిఎం వై సురేష్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆర్ఎం మురళీమోహన్ రావు లతో కలిసి ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ సంక్షేమశాఖల అధికారులు, బ్యాంకర్లు, మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో రాజీవ్ యువ వికాసం పథకంలో దరఖాస్తుల పరిశీలన, అర్హుల ఎంపిక అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంతో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాయితీతో కూడిన రుణ సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో పథకంలో భాగంగా అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఏప్రిల్ 30 లోగా అర్హులను ఎంపిక చేసి, జాబితా సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన అభ్యర్థులు 17,545 మంది దరఖాస్తు చేసుకోగా, 5341 యూనిట్లు లక్ష్యంగా 73 కోట్ల 76 లక్షల రూపాయల రాయితీ, 21 కోట్ల 52 లక్షల రూపాయల బ్యాంక్ రుణం అందించడం జరుగుతుందని, షెడ్యూల్డ్ తెగలకు చెందిన అభ్యర్థులు 4202 మంది దరఖాస్తు చేసుకోగా 1644 యూనిట్లకు గాను 17 కోట్ల 93 లక్షల రూపాయల రాయితీ, 4 కోట్ల 5 లక్షల రూపాయల బ్యాంక్ రుణం, వెనుకబడిన తరగతులకు చెందిన 30 వేల 14 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 3907 యూనిట్లు లక్ష్యం కాగా బ్యాంక్ రుణం, రాయితీ కలిపి 45 కోట్ల 35 లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని, ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన 1047 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 698 యూనిట్లు లక్ష్యం కాగా బ్యాంక్ రుణం, రాయితీ కలిపి 8 కోట్ల 10 లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. ముస్లిం మైనార్టీకి చెందిన 3107 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 650 యూనిట్లు లక్ష్యంగా బ్యాంక్ రుణం, రాయితీ కలిపి 7 కోట్ల 51 లక్షల రూపాయలు, క్రిస్టియన్ మైనార్టీకి చెందిన 137 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 89 యూనిట్లు లక్ష్యంగా 1 కోటి 42 లక్షల రూపాయలు రాయితీ, 44 లక్షల రూపాయలు బ్యాంక్ రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని వివరించారు. ఏప్రిల్ 30 లోగా అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసి, మండలాల వారిగా జాబితా రూపొందించాలని, ఈ జాబితాను సంబంధిత బ్యాంక్ అధికారులకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ అధికారి దుర్గాప్రసాద్, జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, పరిశ్రమల శాఖ జిఎం, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
24-04-2025



# అద్భుతమైన భవిష్యత్తుకు రాచ బాటలు వేసుకోవాలి

**లక్షెట్టిపేట్ బాలికల గురుకుల కళాశాల**

**ప్రిన్సిపల్ రమా కళ్యాణి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-





విద్యార్థులు అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, అద్భుతమైన తమ భవిష్యత్తుకు రాచ బాటలు వేసుకోవాలని జిల్లాలోని లక్షెట్టిపేట్ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ కే.రమా కళ్యాణి తెలిపారు. మంగళవారం విడుదలైన ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన గురుకుల విద్యార్థినీ లను, వారి తల్లిదండ్రులకు బుధవారం కళాశాల ఆవరణంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇంటర్ రెండవ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 994/1000 మార్కులు సాధించి స్టేట్ ర్యాంక్ సాధించిన అస్మిత, ఆమె తల్లిదండ్రులు రామన్న, సునీత దంపతులను, అదేవిధంగా మొదటి సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో 468/470 రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన బెనికి ప్రజ్ఞ ఆమె తల్లిదండ్రులు శ్రీశైలం, శ్రీలక్ష్మి దంపతులను కళాశాల యాజమాన్యం శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం, జ్ఞాపికలను అందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థినీలు మాట్లాడుతూ, గురుకుల కళాశాలతో తామేన్నో విషయాలు నేర్చుకున్నామని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించి, కళాశాల పేరు నిలబెడతామని తెలిపారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె మహేశ్వర రావు మాట్లాడుతూ, విద్యార్థులలో అద్భుతమైన ప్రతిభా సామర్థ్యాలు వెలికి తీయదంలో కృషి చేసిన జూనియర్ అధ్యాపకులందరినీ అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ, కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల జూనియర్ వైస్ ప్రిన్సిపల్ కే శ్రీలత, హౌస్ టీచర్లు స్వప్న, నికిత, ఇతర జూనియర్ లెక్చరర్లు, పేరెంట్స్ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 28 నుండి కేయూ డిగ్రీ పరీక్షలు

**ఏప్రిల్ 27న విద్యార్థులు హాల్ టికెట్లు తీసుకోవాలి**

**బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




జిల్లాలోని కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాల 1, 2, 3,4,5, 6 సెమిస్టర్ల విద్యార్థులకు ఏప్రిల్ 28 నుండి పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ముందుగా ఏప్రిల్ 21 నుంచి పరీక్షలు నిర్వహించ తల పెట్టినా, యూనివర్సిటీ అనివార్య కారణాల వల్ల పరీక్షలు వాయిదా వేసి, ప్రస్తుతం ఏప్రిల్ 28 నుండి పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రకటించిందని తెలిపారు. ఈ విషయాన్ని విద్యార్థిని విద్యార్థులు గమనించాలని సూచించారు. ఏప్రిల్ 27న బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హాల్ టికెట్లు అందజేయనున్నట్లు తెలిపారు.విద్యార్థులు తప్పకుండా కళాశాలకు వచ్చి హాల్ టికెట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్,పరీక్షల కోఆర్డినేటర్ రఫిక్ మహ మ్మద్ పిలుపు నిచ్చారు. విద్యార్థులు బాగా చదువుకొని,పరీక్షలు బాగా రాయాలని ఆకాంక్షించారు.

# జనరల్ మజ్దూర్ కార్మికుల డిజిగ్నేషన్ మార్పు

**జనరల్ అసిస్టెంట్ గా ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి యాజమాన్యం**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి సంస్థలో కేటగిరి-1లో పనిచేస్తున్న జనరల్ మజ్దూర్లను ఇకపై ఆ పేరుతో కాకుండా జనరల్ అసిస్టెంట్ గా నామకరణం చేస్తూ సింగరేణి యాజమాన్యం బుధవారం ఉత్తరులు జారీ చేసింది. ఇటీవల జరిగిన జాతీయ స్థాయి వేజ్ బోర్డు ఒప్పందంలో ఈ పేరు మార్పునకు సంబంధించి తీసుకున్న నిర్ణయాన్ని సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ తక్షణమే అమలు జరపాలని ఆదేశించడంతో ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. దీనితో జనరల్ మజ్దూర్ అనే పేరు ఇకపై కనుమరుగు కానుంది. దీనిపై సింగరేణిలోని 14 వేల మంది జనరల్ మజ్దూర్ల తోపాటు కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు సింగరేణి సంస్థలో కేటగిరి-1లో పనిచేసే వారిని జనరల్ మజ్దూర్ లుగా పరిగణిస్తారు. మజ్దూర్ అంటే హిందీలో కార్మికుడు, కూలి అని అర్థం. సింగరేణి సంస్థలోనే కాక కోల్ ఇండియాలో సైతం ఈ కింది స్థాయి ఉద్యోగులను ఇదే పేరుతో పిలుస్తూ వస్తున్నారు. బొగ్గు తవ్వకం తొలి రోజుల్లో గుత్తేదారులే యజమానులుగా ఉంటుండేవారు. బొగ్గు తవ్వడం కోసం పల్లె ప్రాంతం నుంచి కూలీలను (మజ్దూర్) లను తీసుకొని వస్తుండేవారు. కాలక్రమంలో బొగ్గు గనులు జాతీయకరణ జరిగిన తర్వాత ఈ మజ్దూర్ లను అన్ని రకాల శారీరక శ్రమకు సంబంధించిన పనులకు వినియోగిస్తుండేవారు. కనుక వీరిని జనరల్ మజ్దూర్ లుగా గుర్తించడం జరిగింది. గతంలో కేవలం నిరక్షరాస్యులు మాత్రమే జనరల్ జనరల్ మజ్దూర్లు గా పనిచేస్తుండేవారు. కానీ నేడు కారుణ్య నియామకాల్లో ఉన్నత చదువులు చదివిన వారు సైతం తొలుత బదిలీ వర్కర్లుగా ఎంపికై, ఏడాది తర్వాత జనరల్ మజ్దూర్లుగా గుర్తించబడుతున్నారు. బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో జనరల్ మజ్దూర్లు సైతం కీలకంగా ఉంటున్నందువల్ల, వీరి వృత్తికి సైతం సముచిత గౌరవం ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో జనరల్ మజ్దూర్ అనే పేరును తొలగించి, జనరల్ అసిస్టెంట్ గా మార్పు చేశారు. ఈ మార్పును వెంటనే అమలు జరిపిన సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ నకు కార్మికులు, కార్మిక సంఘాలు తమ కృతజ్ఞతలు తెలిపారు.

# ఉగ్రవాద నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాలి





**పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్**

**ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు ఘన నివాళులు**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఉగ్రవాదాన్ని ఏ రూపంలోనూ సహించకూడదని, ప్రభుత్వాలు ఉగ్రవాద నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్ తెలిపారు. జమ్మూ కాశ్మీర్లోని పహల్గాం సమీప బైసారన్ వ్యాలిలో మంగళవారం పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ, బుధవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దాడిలో మృతి చెందిన మృతులకు సంఘీభావంగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులు చేబూని, ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్ మాట్లాడుతూ, ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. అమాయకులపై జరిగిన ఈ దాడి అత్యంత ఘోరమైనదిగా తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు, పాత్రికేయులు, సామాజిక కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

# రైతులను దోచుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి కట్టింగ్ లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని చెబుతున్నప్పటికీ కొనుగోలు కేంద్రాల్లో మాత్రం ప్రతి 40 కేజీల బస్తాకు రెండు కేజీలు అదనంగా కాంటా వేసి, రైతుల కష్టపడి పండించిన ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటుందని బిజెపి నాయకుడు రఘునాథ్ వెరబెల్లి ఆరోపించారు. బుధవారం ఆయన జిల్లాలోని లక్షెట్టిపేట్ మండలం కొత్తూరు గ్రామంలో బిజెపి నాయకులతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వడ్ల కొనుగోలు తీరును పరిశీలించి, అక్కడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, ప్రతి 40 కేజీల బస్తాకు రెండు కేజీలు అదనంగా కాంటా వేస్తున్న విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన స్వయంగా కొనుగోలు కేంద్రాలను సందర్శించి, అదనంగా కాంటా పెట్టవద్దు అని చెప్పినప్పటికీ, కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ, అదనంగా రెండు కేజీలు కాంట వేధిస్తున్నారు. ఇదే విధంగా రైతుల పండించిన ధాన్యానికి తూర్పార పట్టడం అవసరం లేనప్పటికీ రైతులను ఇబ్బందులు గురి చేస్తూ తూర్పార పట్టించడం సరికాదని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతులకు రసీదు ఇవ్వాలని, ఎలాంటి కట్టింగ్ లేకుండా దాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగిరెడ్డి హేమంత్ రెడ్డి, పెద్దపల్లి పురుషోత్తం, మాధవరపు వెంకట రమణరావు, గుండా ప్రభాకర్, తగరపు గంగన్న, వీరమల్ల హరిగోపాల్, రాజా గురువయ్య, ముష్కం గంగన్న, చంద్రమౌళి లు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 25న మినీ జాబ్ మేళా

**జిల్లా ఉపాధి శిక్షణ అధికారి రవి కృష్ణ**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని అర్హులైన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ఏప్రిల్ 25న జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో గల మిమ్స్ డిగ్రీ కళాశాలలో మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి శిక్షణ అధికారి రవి కృష్ణ బుధవారం ప్రకటనలో తెలిపారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ లో మంచిర్యాల పరిసర ప్రాంతాలలో 30 బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్స్ పోస్టులు భర్తీ చేసేందుకు 18 నుండి 30 సంవత్సరాల వయస్సు, డిగ్రీ అర్హత కలిగి ఉండాలని, శ్రీవిజయ బయో ఫెర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ కంపెనీలో మంచిర్యాల పరిసర ప్రాంతాలలో 30 సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, 10 గ్రూప్ లీడర్స్, 10 టీమ్ మేనేజర్ పోస్టులకు 20 సంవత్సరాల వయస్సు, ఎస్ఎస్సి, ఇంటర్, డిప్లొమా అండ్ బిఎస్సి అగ్రికల్చర్, ఎంబిఏ మార్కెటింగ్ అర్హత కలిగి ఉండాలని తెలిపారు. ఇతర వివరాలకు 9666155347, 9640731731, 9110368501 నంబర్లలో సంప్రదించవచ్చునన్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో జిల్లా విద్యార్థుల ప్రతిభ

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలలో జిల్లా విద్యార్థులు ప్రతిభ చాటారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన జిల్లాలోని మందమర్రి తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులను ఆయన శాలువాలతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో ద్వితీయ సంవత్సరం ఎంపిసి లో జి అనూష (987), టి హర్షిత (982), బిపిసి లో పి వైశాలి (986), ఏం హాసీని (973), సిఈసి ప్రతిమా దేవి (932), కె శ్రీనిధి (927) మార్కులు సాధించారని తెలిపారు. భవిష్యత్తులో వార్షిక పరీక్షల ఫలితాలలో మంచిర్యాల జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సారా తస్నీమ్, సంబంధిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కుళాయిలకు మోటార్లు బిగిస్తే చర్యలు తప్పవు...

**బోధన్ మున్సిపల్ డిఈ యోగేష్**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో మున్సిపాలిటీ కుళాయిలకు ప్రజలు మోటార్లను ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని మున్సిపల్ డిఈ యోగేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం బోధన్ మున్సిపల్ డిఈ యోగేష్ మాట్లాడుతూ.. ఎవరైనా నల్లాలకు మోటార్లు బిగించి పట్టుబడితే వారిపై వాటర్ బోర్డ్ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మోటార్లు సీజ్ చేయడంతో పాటు జరిమానా కూడా విధించడం జరుగుతుందని అన్నారు.ప్రతి రోజు వార్డుల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. వార్డులలో ఎవరైనా కుళాయిలకు మోటర్లను బిగిస్తే తమకు సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ప్రజలు తమ కుళాయిలకు మోటార్లు బిగించవద్దని హెచ్చరించారు. వేసవికాలంలో ప్రజలు తాగునీటిని పొదుపుగా వాడుకోవాలని, నీటి వృధాను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.



# ఉగ్రవాదులను అంతమొందించాలి

**కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి**

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




కాశ్మీర్ లోని పహల్గంలో మంగళవారం మారు పోలీస్ విషయంలో వచ్చి విచక్షణ రహితంగా బుల్లెట్లతో దాడులు చేసిన పాకిస్తాన్ ప్రేరేపిత లష్కరే తోయిబా ఉగ్రవాదులను గుర్తించి, వారిని అంతమొందించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్ బుధవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశ పౌరులపై జరిగిన ఉగ్రదాడికి నైతిక బాధ్యత వహిస్తూ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలన్నారు. ఉగ్రదాడిలో మరణించిన వారికి కోటి రూపాయలు, గాయపడిన వారికి 25 లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉగ్రదాడికి కారణమైన పాక్ ప్రభుత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా ఒంటరిని చేయాలని, వాణిజ్య, వ్యాపార, పర్యాటక రంగాలపై ఆంక్షలు విధించాలన్నారు. ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్లో అలజడి సృష్టించడమే ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఉగ్రవాదాన్ని కట్టడి చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని, దేశవ్యాప్తంగా పౌరులందరూ ఈ ఘటనను ముక్తకంఠంలో ఖండించాలని పిలుపునిచ్చారు.

# వాతావరణ మార్పులు - ప్రభావం, వడదెబ్బ పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాతావరణ మార్పులు దాని ప్రభావం, వడదెబ్బ నుంచి రక్షించుకుందాం అనే పోస్టర్లను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు అంకిత్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ మార్పులు దాని ప్రభావం వల్ల తీవ్రమైన వేడితో కూడిన ఎండలు ఉన్నందువల్ల జిల్లా ప్రజలంతా సరియైన జాగ్రత్తలు తీసు కోవాలన్నారు. ముఖ్యంగా వీలైనంతవరకు ఇంట్లోనే ఉండడం, సరిపడా ద్రవాలు తీసుకోవడం, కాటన్ వస్త్రాలను ధరించడం, తొందరగా వడదెబ్బకు గురయ్యే వారు ఇతరుల కన్నా ఎక్కువ జాగ్రత్తగా ఉండడం మంచిదన్నారు. వివిధ శాఖల జిల్లా అధికారులు వడదెబ్బ నివారణ పైవారి ప్రణాళిక కనుగుణంగా చేయవలసినవి, చేయకూడనివి పాటించేలా చూడాలన్నారు. అదేవిధంగా యజమానులు వారి వద్ద పనిచేసే కార్మికుల కోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. వైద్యాధికారులు, వైద్య సిబ్బంది అందరూ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఔషధాలు సరిపడా ఉంచుకొని, వడదెబ్బకు గురైన వారికి తక్షణమే చికిత్స అందించాలన్నారు. అదేవిధంగా ప్రజల్లో విస్తృతంగా వడదెబ్బపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ దిలీప్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి. రాజశ్రీ, పిఓఎన్సిడి డాక్టర్ సామ్రాట్ యాదవ్, డిప్యూటీ డెమో నాగలక్ష్మి, డి హెచ్ ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, హెచ్ ఈ ఓ నాగరాజు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
24-04-2025
4

# స్టాళ్లను సందర్శించిన కలెక్టర్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న రైతు మహోత్సవం చివరి రోజైన బుధవారం జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతుతో పాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి తదితరులు రైతు మహోత్సవ వేదిక, స్టాళ్లను సందర్శించారు. రైతులు, రైతు ప్రతినిధులతో మమేకం అయ్యి మూడు రోజుల పాటు కొనసాగిన ఈ కార్యక్రమం గురించి వారి స్పందనను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మహోత్సవ వేడుక నిర్వహించడం పట్ల హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. సాగు విషయాలలో అనేక నూతన విధానాలు, సరికొత్త పద్ధతులు, ఆధునిక సాంకేతికత గురించి తెలుసుకో గలిగామని, రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డు గ్రహీతలైన అభ్యుదయ రైతుల అనుభవాలతో పాటు వ్యవసాయ, ఉద్యానవన విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు, సైంటిస్టులు, నిపుణులు తమ పరిశోధనా అనుభవాలను, నేటి సామాజిక వ్యవసాయక స్థితిగతులను మేళవిస్తూ అనేక అంశాలపై అవగాహన కల్పించారని, పంటల సాగులో నూతన ఒరవడికి, అధిక దిగుబడుల సాధనకు ఈ మేళా ఎంతగానో దోహదపడు తుందని గట్టి నమ్మకాన్ని వెలిబుచ్చారు.

# మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

## కార్మిక సంఘాల జిల్లా సదస్సులో వక్తల పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20న జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదం కోసం కార్మిక సంఘాల జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో సమ్మె సన్నాహాక జిల్లా సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా వచ్చిన ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే. వెంకటేష్, టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ, ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ, కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం జరిగిందనీ, వీటికి వ్యతిరేకంగా ఇప్పటికే ఆయా కార్మిక సంఘాలు ఆందోళనలో నిర్వహించిన ప్పటికీ మోడీ ప్రభుత్వం వాటిని రద్దు చేయలేదన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఇప్పటికే మార్చి 18న ఢిల్లీలో సదస్సును నిర్వహించి మే 20న దేశవ్యాప్త సమ్మె కు పిలుపునిచ్చారు. అందులో భాగంగా రాష్ట్ర సదస్సును కూడా నిర్వహించామని, సమ్మె ఏర్పాట్లలో భాగంగా జిల్లా సదస్సులు జరుగుతున్నాయని వారన్నారు. కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను అమలు చేయాలని చూస్తుందని కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకు వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లేబర్ కోడ్లను అమలు చేసి కార్మిక హక్కులను హరించే ప్రయత్నం చేస్తుందని వారు విమర్శించారు. ఈ సంవత్సరం బడ్జెట్లో కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా కేటాయింపులు చేశారని సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టి సామాన్యులపై భారాలు వేయటం, కార్పొరేట్ సంస్థలకు పెట్టుబడుదారులకు వేలకోట్ల రూపాయల రాయితీలను ప్రకటించి ఆర్థిక అసమానతలను పెరిగే విధంగా చేస్తున్నారని ఫలితంగా నిరుద్యోగం, దారిద్రం పెరుగుతుందని వారన్నారు. ఈ చర్యలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం సమైక్యంగా పోరాడినప్పుడే నరేంద్ర మోడీ విధానాలను తిప్పికొట్టగలుగుతామని వారు పిలుపు నిచ్చారు. ఐఎన్ టియుసి జిల్లా అధ్యక్షుడు రమేష్ గౌడ్, టిఆర్ఎస్కెవి జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి, ఏఐసీసీటియు జిల్లా నాయకులు ఖాజా మొయినుద్దీన్ తదితరులు మాట్లాడారు. ఈ సదస్సుకు ఏఐటియుసీ జిల్లా అధ్యక్షులు నర్సింగ్ రావు, సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, టీయూసీఐ జిల్లా కార్యదర్శి ఎం.సుధాకర్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు బి. భూమయ్య అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వై. ఓమయ్య సమ్మె తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్, టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకన్న, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి దాసు, వివిధ సంఘాల నాయకులు రమేష్ బాబు, రాజేశ్వర్, శివకుమార్ మల్లేష్, రవి, శ్రీనివాస్, సాయన్న, గంగాధర్ తదితరులతోపాటు వివిధ కార్మిక సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# రైతు మహోత్సవ వేడుకలతో పొరుగు జిల్లాలకు ఎంతో ప్రయోజనం చేకూరింది

## జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన నిజామాబాద్ జిల్లాలో రైతు మహోత్సవ వేడుక నిర్వహించడం వల్ల స్థానిక రైతులతో పాటు జిల్లాకు అనుకుని ఉన్న కామారెడ్డి, జగిత్యాల, సిరిసిల్ల, నిర్మల్ జిల్లాల రైతులకు కూడా ఇది ఎంతో ప్రయోజనం చేకూర్చిందని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. గిరిరాజు ప్రభుత్వా డిగ్రీ కళాశాల గ్రామంలో నిర్వహించిన రైతు మహోత్సవ చివరి రోజు ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులు, సామాజిక అవసరాలకు అనుగుణంగా వ్యవసాయ, అనుబంధ రంగాలలో శాస్త్రవేత్తలు కనుగొన్న నూతన ఆవిష్కరణలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సాగు రంగంలో మెళకువలు, యాంత్రీకరణ తదితర అంశాలపై సైంటిస్టులు, నిపుణులు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అభ్యుదయ రైతులు వారి అనుభవాలను తోటి రైతులతో పంచుకున్నారని అన్నారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖలతో పాటు అనుబంధ రంగాల ఉత్పత్తులకు సంబంధించిన సుమారు 130 కు పైగా స్టాళ్లను రైతులు ఎంతో ఆసక్తిగా తిలకిస్తూ, ప్రయోగాత్మక పరిశీలన ద్వారా అవగాహనను పెంపొందించుకోగలిగారని కలెక్టర్ తెలిపారు. ఇక్కడ పరిశీలించిన అంశాలను, నూతన సాగు విధానాల గురించి రైతులు గ్రామాలలో సహచర రైతులకు తెలియజేస్తూ వారిని కూడా అధిక దిగుబడుల సాధన దిశగా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ రైతు మహోత్సవానికి ఎలాంటి అవరోధాలు తలెత్తకుండా విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచామని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, ఉద్యానవన శాఖ సంయుక్త సంచాలకులు శ్రీనివాస్ రావు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# శంకర్ భవన్ పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

- శంకర్ భవన్ పాఠశాల అభివృద్ధికి తన ట్రస్ట్ ద్వారా సహకారం అందిస్తా
- ఈ పాఠశాలను ఎంపిక చేసి గతేడాది 27 లక్షలు, అటల్ టింకరింగ్ ల్యాబ్ కోసం 10 లక్షల నిధులు కేటాయించింది
- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని శంకర్ భవన్ ప్రభుత్వ పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. నగరంలోని కోటగల్లి శంకర్ భవన్ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతు కేంద్రప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్య, మౌలిక సదుపాయాల నాణ్యతను మెరుగుపరచడానికి పీఎం శ్రీ పథకం కింద శంకర్ భవన్ పాఠశాల ఎంపిక చేసి గత సంవత్సరం 27 లక్షలు, అటల్ టింకరింగ్ ల్యాబ్ కొరకు 10 లక్షల నిధులు కేటాయించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి శ్రీ నిధుల ద్వారానే శంకర్ భవన్ పాఠశాల అభివృద్ధి జరుగుతుందని, రాష్ట్రంలో ఉత్తమ పాఠశాలగా శంకర్ భవన్ పాఠశాలను తీర్చిదిద్దాలని విద్య శాఖ అధికారులకు సూచించారు. గత ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వాలు మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాలలు పథకాలు పేరుకే పరిమితం అవుతున్నాయి తప్పితే ప్రభుత్వ బడులు మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆయన విమర్శించారు. అర్బన్ నియోజకవర్గంలో పేద, మధ్య తరగతి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్య అందించడమే తన లక్ష్యం అని, శంకర్ భవన్ పాఠశాల అభివృద్ధికి తన ట్రస్ట్ ద్వారా సహకరిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల విద్యార్థులతో పోటీ పడి చదవాలని ఉత్తమ ర్యాంకులను సాధించాలని సూచించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడా, యోగ, వివిధ కళ రంగాలలో కూడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. విద్యలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు ప్రోత్సాహకరంగా షిల్డ్, బహుమతులను విద్యార్థులకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, మండల అధికారి సాయ రెడ్డి, హెడ్ మాస్టర్ రాంచందర్, అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ ఛైర్పర్సన్ గోదావరి, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడికి నిరసనగా హిందూ ఐక్యవేదిక ర్యాలీ...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గంలో జరిగిన ఉగ్రవాద దాడిని,పశ్చిమ బెంగాల్ లో హిందువుల పై జరుగుతున దాడులుకు నిరసనగా బుధవారం ర్యాలీ నిర్వహించారు.హిందు ఐక్యవేదిక ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని మారుతి మందిరం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో కాగడాల ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు.

# జమ్మూ కాశ్మీర్ ఉగ్ర చర్యను ఖండిస్తున్నాం

- నిందితులను ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టం
- జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జమ్మూ కాశ్మీర్ లో జరిగిన మారణకాండ కు కారకులైన ఉగ్రవాదులను ఎట్టి పరిస్థితుల్లో వదిలి పెట్టమని ప్రతి చర్య ఉంటుందని జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టదన్నారు. మతం ఆధారంగా మతాన్ని లక్ష్యంగా చేసుకొని దాడి చేశారని అన్నారు. మతాన్ని లక్ష్యం చేసుకుని ఇలాంటి దృశ్చర్య కు పాల్పడ్డారో యావత్ దేశం మొత్తం ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సంఘటనని అన్ని మతాలవారు ఖండించాల్సిన అవసరం ఉందని, ఇంతకుముందు ఉగ్రవాదానికి మతం రంగు లేదని చాలామంది అన్నారు. కానీ మతం ఆధారంగానే దాడులు జరుగుతున్నాయని ఈరోజు స్పష్టమైనదని, ఈ దృశ్చర్యకు వెనకాల ఎవరు ఉన్నా ఏ దేశం ఉన్న భారతదేశం మాత్రం వదిలిపెట్టదని అన్నారు. గాయపడిన వాళ్లు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాను ప్రాణాలు కోల్పోయిన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# బదిలీ పై వెళ్తున్న ఉపాధ్యాయునికి సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని పోచారం జడ్పీ హైస్కూల్ నుండి ట్రాన్స్ఫర్ పై వెళ్తున్న ఉపాధ్యాయునికి సన్మానం చేశారు.ఈ మేరకు బుధవారం స్థానిక పాఠశాలలో సహచర ఉపాధ్యాయులు ట్రాన్స్ఫర్ పై వెళ్తున్న ఉపాధ్యాయుడు వేణు మాధవ రావును శాలువాలతో, పూలమాలలతో సత్కరించి సన్మానించారు. మ్యూచ్యువల్ ట్రాన్స్ఫర్ లో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నంకు బదిలీ కావడం జరిగిందని,విధి నిర్వహణలో తనకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఆర్టియు మండల అధ్యక్షుడు సాయిరెడ్డి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి ఉత్సవాల కరపత్రాల విడుదల...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎస్సి ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఈనెల 30 న నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎడపల్లి మండల అంబేద్కర్ దళిత సేవ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం ఉత్సవ కార్యక్రమ వాల్ పోస్టర్లను విడుదలచేశారు.ఈ సందర్భంగా మాల మహానాడు బోధన్ డివిజన్ సంయుక్త కార్యదర్శి శ్రావణ్ కుమార్,మండల అంబేద్కర్ దళిత సేవ సంఘం అధ్యక్షుడు సూర్యకాంత్ వాగ్మరే లు స్థానిక విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్,మహాత్మా జ్యోతిభ పూలే,బాబు జగ్జీవన్ రాంల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎస్సి,ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ బోధన్ డివిజన్ కన్వీనర్ నీరడి ఈశ్వర్ అధ్యక్షతన నిర్వహించే ఈ కార్యక్రమానికి దళిత సేన రాష్ట్ర అధ్యక్షులు జె బి రాజు,గాలి వినోద్ కుమార్,ప్రసన్న హరికృష్ణ తదితరులు హాజరవు తున్నట్లు తెలిపారు.అలాగే నర్సి రోడ్ నుండి అంబెద్కర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ ఉంటుందన్నారు. ఈ నెల 30న సాయంత్రం 4 గంటలకు నిర్వహించే జయంతి ఉత్సవాలకు దళిత గిరిజన,బీసీ సోదరీ సోదరులు హాజరు కావాలని వారు కోరారు.ఈ సమావేశంలో దళిత సేవసంఘం నాయకులు ప్రముఖ సీనియర్ న్యాయవాది కన్వీనర్ నీరడి ఈశ్వర్,బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు సింగాడే పాండు,సలహాదారుడు కొంద్ర వెంకటి, కో కన్వీనర్ నీరడిరవి, భీమ్ రావు, సురేందర్, మండల అధ్యక్షులు సాయిలు,మచ్కూరి గంగాధర్, జగ్గరి మోహన్, ప్రదీప్, గౌతమ్, నగేష్, రాహుల్, పరిషిత్, వాగ్మరె సిద్దార్థ్, తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే భూ భారతి

### అవగాహన సదస్సులలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



రైతుల భూములపై వారికి పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం నూతనంగా భూభారతి చట్టం తెచ్చిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. ఈ క్రమంలో ఎవరికైనా భూ సంబంధిత సమస్యలు ఉంటే వాటిని భూభారతి ద్వారా పరిష్కరించేందుకు గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని, తద్వారా రైతులకు భూములపై పూర్తి భరోసా లభిస్తుందని అన్నారు. భూభారతి (భూమి హక్కుల రికార్డు ) చట్టం-2025 పై బుధవారం చందూర్, మోస్రా మండల కేంద్రాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పాల్గొని, రైతులకు ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ప్రజల కోసం ప్రత్యేకించి రైతులకు వారి భూములకు సంబంధించి ఏవైనా వివాదాలు ఉంటే వాటిని తొలగించి, భూములపై పూర్తి హక్కులు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించనుందని అన్నారు. ధరణిలోని వివరాల ప్రకారం భూభారతి రికార్డులలో వాటిని నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అయితే, రైతులు తమ భూములకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే అర్జీలు అందించవచ్చని సూచించారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. కానీ ప్రస్తుత భూభారతి చట్టం కింద భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో దరఖాస్తు చేసుకుంటే న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డీఓకు, అక్కడ కూడా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. భూభారతి ద్వారా కింది స్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల భూమికి సంబంధించిన చిన్నచిన్న సమస్యలు మండల స్థాయిలోనే సత్వరం పరిష్కారం అవుతాయని కలెక్టర్ అన్నారు. ధరణిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 33 మాడ్యూల్స్ ఉండడం వల్ల ఏ మాడ్యూల్ కింద దరఖాస్తు చేయాలన్నది తెలియక ఒకింత ఇబ్బందులు పడేవారని, భూభారతిలో కేవలం నాలుగు మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభమైన పద్ధతిలో దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని అన్నారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని, ఇదివరకటి ధరణిలో ఇలాంటి అవకాశం ఉండేది కాదన్నారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం అన్ని కోణాలలో, మేధోమథనం చేసిన మీదట సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. భూ సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులు అవగాహన ఏర్పర్చుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో అప్పీల్ వ్యవస్థ ఉందని, అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని అన్నారు. ఈ చట్టం ద్వారా రైతులకు వారి భూముల వివరాలతో కూడిన ఆధార్ తరహాలో భూధార్ సంఖ్యను కేటాయిస్తారని తెలిపారు. భూ సమస్యలు తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు ఈ చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, మిగితా అన్ని రకాల భూముల రికార్డులు రెవెన్యూ కార్యాలయంలో నమోదు అయి ఉంటాయని అన్నారు. భూ వివరాలతో పాటు భూమి హద్దులతో కూడిన సర్వే మ్యాప్ పట్టా పాస్ పుస్తకానికి జత చేయబడుతుందని సూచించారు. అసైన్ మెంట్ భూములకు సంబంధించి కూడా త్వరలోనే ప్రభుత్వం సమగ్ర మార్గదర్శకాలను జారీ చేయనుందని తెలిపారు. అనంతరం ఆయా అంశాలపై రైతులు వెలిబుచ్చిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. భూభారతి చట్టంలో ఇంకా ఎలాంటి అంశాలు చేరిస్తే బాగుంటుందనే దానిపై రైతులు సలహాలు, సూచనలు చేయవచ్చని సూచించారు. ఈ సదస్సులలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలు ఫీజుల దోపిడికి నిలయాలు

- జేఈఈ మెయిన్స్ ఫలితాల తప్పుడు ర్యాంకులను ప్రచారం చేస్తున్న యాజమాన్యాలపై చీటింగ్ కేసు నమోదు చేయాలి
- పీడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జే. రాజేశ్వర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలో శ్రీ చైతన్య, నారాయణ కార్పొరేట్ స్కూల్స్ ఫీజుల దోపిడికి నిలయాలు మారాయని వీటిపై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో నీలం రామచంద్రయ్య భవన్ లో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం రాజేశ్వర్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రార ంభం కాకముందే రాయితీల పేరుతో వచ్చే విద్యా సంవత్సరం సిబిఎస్ సిలబస్ తో మా విద్యాసంస్థలు వెలుస్తున్నాయని, విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు చేసుకుంటున్నారని, వచ్చే విద్యా సంవత్సరం పదవ తరగతి విద్యార్థుల కన్ఫర్మేషన్ కోసం ఈ సంవత్సరం 9వ తరగతి విద్యార్థుల దగ్గర సగం ఫీజు వసూలు చేశారని, బుక్స్ కూడా కొనుకోవాలని ఆదేశాలు జారీ చేశారని అన్నారు. .ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతున్న చైతన్య నారాయణ విద్యాసంస్థల నూతనంగా ఏర్పాటు చేసే బిల్డింగ్స్ కి విద్యాశాఖ అనుమ తులు ఇవ్వకూడదని, వెంటనే వచ్చే విద్యా సంవత్సరం ఫీజులు, అడ్మిషన్లపై శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలపై విచారణ చేపట్టి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు దేవిక, మనోజ్, నిఖిల్, రాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణాన్ని తలపించిన రైతు మహోత్సవం వేడుక

- ఉత్సాహంగా పాల్గొన్న అన్నదాతలు
- ఆధునిక సాగుపై సలహాలు, సూచనలు అందించిన శాస్త్రవేత్తలు, నిపుణులు
- విశేషంగా ఆకట్టుకున్న వ్యవసాయ, అనుబంధ రంగాల స్టాళ్లు
- నూతన సాగు పద్ధతులపై అనుభవాలను పంచుకున్న ఆదర్శ రైతులు
- సందేహాలను నివృత్తి చేసుకున్న ఐదు జిల్లాల రైతులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఈ నెల 21 నుంచి 23 వరకు మూడు రోజుల పాటు నిర్వహించిన రైతు మహోత్సవం వేడుక బుధవారం సాయంత్రంతో ముగిసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేయగా నిజామాబాద్ తో పాటు కామారెడ్డి, సిరిసిల్ల, నిర్మల్, జగిత్యాల ఐదు జిల్లాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో పండుగ వాతావరణం కనిపించింది. వ్యవసాయ, అనుబంధ రంగాలకు చెందిన 130 కు పైగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రైతులు, వారు పండించిన ఉత్పత్తులతో పాటు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల ఉత్పత్తులను, ఆధునిక సాగు పరికరాలు, అధిక దిగుబడులను అందించే వంగడాలు, మేలు జాతి పాడిపశువులు తదితర వాటిని స్టాళ్లలో ప్రదర్శించగా, రైతులు ఎంతో ఆసక్తితో తిలకించారు. వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య శాఖ శాస్త్రవేత్తలు, నిపుణులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యానవన యూనివర్సిటీ, ఇతర వ్యవసాయ పరిశోధనా కేంద్రాల శాస్త్రవేత్తలు మూడు రోజుల పాటు కొనసాగిన వర్క్ షాపులో ఆయా అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఏ. జానయ్య, వివిధ విభాగాల అధిపతులు శ్రీలత, అంజయ్య, చంద్రశేఖర్, ప్రవీణ్, శివకృష్ణ, శాస్త్రవేత్తలు రాజ్ కుమార్, శ్వేత, రాజశేఖర్, విజయ్, స్వప్న తదితరులు వివిధ రకాల పంటల సాగులో పాటించాల్సిన మెళుకువలు, సస్య రక్షణ చర్యలు, ఆధునిక వ్యవసాయం, భూసారం పెంపుదల, అధిక దిగుబడులను అందించే వంగడాలు, తక్కువ పెట్టుబడులతో అధిక లాభాలను సాధించేందుకు అవలంభించాల్సిన పద్ధతులు, వాణిజ్య పంటల ఎంపికకు పరిశీలించాల్సిన అంశాలు తదితర విషయాలపై సెషన్ల వారీగా రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పురస్కారాలు అందుకున్న అభ్యుదయ రైతులతో పాటు రైతు ఉత్పాదక సంస్థల ప్రతినిధులు సైతం రైతు మహోత్సవం వేదిక ద్వారా తమ అనుభవాలు పంచుకున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన సౌకర్యాలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్యను కల్పించడం జరుగుతుందని పలువురు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. బుధవారం ఎడపల్లి మండలంలోని ఆయాగ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్,టీచర్స్ మీటింగ్ నిర్వహించారు.విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను పంపిణీ చేసి ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న సౌకర్యాలపై, విద్యపై పేరెంట్స్ తో చర్చించారు. ఇంకా మెరుగైన సేవలు,విద్య అందించేందుకు పేరెంట్స్ సలహాలు, సూచనలు ఇవ్వాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,కమిటీ సభ్యులు,తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

# రైతు మహోత్సవం స్టాళ్లను సందర్శించిన పోలీస్ కమీషనర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మూడు రోజులపాటు నిర్వహించిన రైతు మహోత్సవం బుధవారం ముగింపు సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పలు స్టాళ్లను సందర్శించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రైతు మహోత్సవంలో నిజామాబాద్, కామారెడ్డి, సిరిసిల్ల, నిర్మల్, జగిత్యాల జిల్లాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్టాళ్లను సందర్శించారు. అధిక దిగుబడులను అందించే వంగడాలు, మేలు జాతి పాడి పశువులు, సాగు పరికరాలు, వ్యవసాయ అనుబంధ రంగాల ఉత్పత్తులను తిలకించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రాష్ట్రంలోని పలు యూనివర్సిటీల శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు వివిధ రకాల పంటల సాగులో పాటించాల్సిన మెలకువలు, సస్యరక్షణ చర్యలు, ఆధునిక వ్యవసాయం, భూసారం పెంపుదల, అధిక దిగుబడులను అందించే వంగడాలు, తక్కువ పెట్టుబడులతో అధిక లాభాలు తదితర అంశాలను క్షుణ్ణంగా వివరించారు.

# జాన్కంపేట్ లో చోరీ.. బంగారం..

### నగదు ఎత్తుకెళ్లిన దుండగులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో మంగళవారం అర్థరాత్రి ఓఇంట్లో చోరీ జరిగింది.ఈ సంఘటన బువారం ఉదయం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన పారపల్లి శంకర్ అనే వ్యక్తి అనారోగ్యతో బాధపడుతున్నాడు.ఈ క్రమంలో ఇంటి తలుపులు తెరచి పెట్టుకొని కుటుంబ సమేతంగా ఇంట్లో నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి చోరీకి పాల్పడ్డారు.పడక గదిలో ఉన్న బీరువాలోని మూడున్నర తులాల బంగారంతో పాటు ఆరు బయట నిద్రిస్తున్న బాధితుని భార్య మెడలో నుండి 2తులాల పుస్తెల తాడు, 5వేల నగదును ఎత్తుకెళ్లారు. ఈచోరీ సమయంలో అలికిడి కావడంతో బాధితుని కొడుకు లేసి దుండగున్ని వెంబడించడంతో పారిపోయాడు.పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఈ మేరకు క్లూస్ టీమ్ సంఘటన స్థలానికి చేరుకొని ఆనవాళ్లు, వేలిముద్రలు సేకరించారు. ఈ చోరీ ఘటనలో మొత్తం ఐదున్నర లక్షల సొత్తు చోరికి గురైందని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.ఎండాకాలం ఆరుబయట నిద్రించేవాళ్ళు అప్రమత్తంగా ఉండాలని, విలువైన నగలు, బంగారంతో బయట పడుకోకూడదని ఈ సందర్భంగా ఎస్సై వంశీ కృష్ణారెడ్డి సూచించారు.

# ప్రజలు సద్భావనతో ధర్మ మార్గంలో నడుచుకోవాలి...

### పిట్ల కృష్ణ మహారాజ్...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ప్రజలు సద్భావనతో ధర్మ మార్గంలో నడుచుకోవాలని మల్లారం లింగేశ్వర గుట్ట ఆశ్రమ పీఠాధిపతి పిట్ల కృష్ణ మహారాజ్ పేర్కొన్నారు.ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో శ్రీ హనుమత్ సమేత ఆత్మలింగేశ్వర శివాలయ 13వ వార్షికోత్సవాన్ని గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మల్లారం లింగేశ్వర గుట్ట ఆశ్రమ పీఠాధిపతి పిట్ల కృష్ణ మహారాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం నుండి ఆలయంలో రుద్రాభిషేకం నిర్వహించి 216 కలశాలతో ఆలయ శిఖరానికి కుంభాభిషేకం నిర్వహించామని తెలిపారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో యజ్ఞం నిర్వహించి మహిళలతో కుంకుమార్చన నిర్వహించామని అన్నారు.ప్రతి ఒక్కరు సత్ప్రవర్తన కలిగి ఉండి స్త్రీల పట్ల గౌరవంతో మెదులుతూ భక్తి భావనలు అలవర్చుకొని ధర్మ మార్గంలో నడుచుకోవాలని సూచించారు.ఒకరి పట్ల మరొకరికి సద్భావన కల్గి ఉంటే ప్రతీ ఒక్కరికీ మేలు కలుగుతుందని, దీని వల్ల ప్రజలంతా సుఖ శాంతులతో ఫరడవిల్లుతారని అన్నారు. నేటి కాలంలో భక్తి భావనలు పెంపొందించుకోవాలని,హిందూ సంస్కృతిని కాపాడుకోనేందుకు పుణ్యక్షేత్రాల సందర్శన అతి ముఖ్యమన్నారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్థులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన అంబటి, మడుపల్లి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన కాసాని నాగేశ్వరరావు, పోలమ్మ దంపతుల కుమారుడైన సతీష్ ,కోడలు అశ్విని పెళ్లి సందర్భంగా నూతన వధూవరులను రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్ ,మండల కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, కాసాని బాల కుమార్ గౌడ్ ,గురజాల జయ, బైరి వెంకటేశ్వర్లు ,గ్రామ పెద్దలు మరీదు ఆంజనేయులు, ఆళ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
24-04-2025


# భూ భారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్/గాంధారి

భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా బుధవారం సదాశివనగర్, గాంధారి రైతువేదికల్లో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్థానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసి, గడచిన 12 ఏండ్లుగా అనుభవంలో ఉంటూ 12.10.2020 నుండి 10.11.2020 మధ్య కాలంలో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డులలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డుల జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఇంతే నివృత్త చేసుకోవచ్చని తెలిపారు. గతంలో ధరణీలో అప్పీలు కు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు, ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు. చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. సదాశివనగర్ లో జరిగిన కార్యక్రమంలో ఆర్డీఓ వీణ మాట్లాడుతూ, భూ భారతి చట్టం గురించి వివరించారు. గత ధరణీ లో 33 మాడ్యూల్స్ ఉండేదని, ఈ భూ భారతి చట్టంలో కేవలం 6 మాడ్యూల్స్ తో భూముల యాజమానుల సమస్యలు తీర్చడానికి వీలు కలుగుతుందని తెలిపారు. భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. వార సత్వంగా వస్తున్న యజమానులకు పేరు మార్పులు చేయవచ్చని, దానికి ముందు కుటుంబ సభ్యులకు నోటీసులు జారీ చేసి ఆర్డీఓ పూర్తి విచారణ జరిపి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్, స్టాంపు డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారనీ తెలిపారు.



గతంలో ధరణీ లో అప్పీలు ప్రోవిజన్ లేదని, కేవలం సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని తెలిపారు. భూభారతి చట్టంలో తహసీల్దార్ నిర్ణయించిన వాటిపై అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉందని, ఆర్డీఓ ఇచ్చిన ఆదేశాలకు అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, ఒక వేళ కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరాలు ఉంటే భూమి ట్రిబ్యునల్ కు వెళ్లవచ్చని తెలిపారు. అంతకుముందు చట్టం పై రూపొందించిన వివరాలను ఆయా తహసీల్దార్లు వివరించారు. సదాశివనగర్ లో రైతు బంటు భూమేష్ మాట్లాడుతూ, ధరణీ పోర్టల్ వలన రైతులకు అన్యాయం జరిగిందని, కుటుంబాల్లో గొడవలు జరిగాయని తెలిపారు. గాంధారి లో జరిగిన సమావేశంలో రైతు రాజన్న మాట్లాడుతూ,పేద రైతులను దృష్టిలో పెట్టుకొని భూ భారతి ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతీ సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. రైతు లక్ష్మీ ప్రియ మాట్లాడుతూ, ప్రజలు రైతులు సామరస్యంగా, ఓర్పుతో భూముల సమస్యలు పరిష్కరించుకోవాలని, చట్ట ప్రకారం భూములు సంక్రమిస్తాయని తెలిపారు. ముకుంద రావు మాట్లాడుతూ, ధరణీ వ్యవస్థ వైఫల్యాలు చెందిందని, ధరణీ వలన పెద్దోడికి లాభం పేద వాడికి అన్యాయం జరిగిందని తెలిపారు. ఈ సదస్సులోఆయా మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## స్వర్గీయ బుద్ధి రాజేశ్వర్ ప్రథమ వర్ధంతి పాల్గొన్న పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బోధన్ నియోజకవర్గం సాలుర మండల కేంద్రంలో బోధన్ మాజీ ఎంపీపీ బుద్దె సావిత్రి భర్త మాజీ సర్పంచ్ కీ.శే.శ్రీ బుద్దె రాజేశ్వర్ ప్రథమ వర్ధంతి కి బుధవారం హాజరై కీ.శే. శ్రీ బుద్దె రాజేశ్వర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. ఈ కార్యక్రమంలో బోధన్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు రాజు , కోటగిరి మార్కెట్ కమిటీ అధ్యక్షులు గైక్వాడ్ హన్మంతు టి పి సి సి డెలిగేట్ గంగా శంకర్ , కోటగిరి మాజీ జెడ్పీటీసీ ఎగ్గొల్లి శంకర్, కోటగిరి మండల నాయకులు, ప్రజా ప్రతినిదులు, గ్రామస్థులు, పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం బస్వాపురం గ్రామానికి చెందిన దొడ్డ రవి భవాని దంపతుల కుమారుడు పవన్ కుమార్, మమత వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన గోపి. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు సోమ నాగేశ్వరరావు ,సయ్యద్ ఉస్మాన్ ,శీలం నరసింహారావు, కన్నెబో యిన పాండు రంగారావు, మాలపు కోటేశ్వరరావు, ఆవుల కొరివి వీరయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉగ్రదాడిలో అసువులు బాసిన వారికి టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాద దాడిలో అసువులు బాసిన వారికి టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు శ్రమారం జగదీశ్వర్, టిఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హుస్సేనీ ఆదేశానుసారం అజాగా జరిగిన జమ్మూ కాశ్మీర్, పెహల్గాం ఉగ్రవాద ఘటనను ఖండిస్తూ ఘటనలో మరణించిన సామాన్య ప్రజలకు, యాత్రికుల పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులందరికీ ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరుస్తూ టీఎన్జీవో జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ అధ్యక్షతన టిఎన్జీవో జిల్లా కార్యాలయం నుంచి ధర్నా చౌక్ శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ మాట్లాడుతూ.. ఎల్లప్పుడూ ఉద్యోగుల సమస్యలపైనే ఎప్పటికప్పుడు స్పందిస్తూనే, సమాజం లో జరుగుతున్న దాడులను, అమానుష ఘటనలకు మేము సైతం శాంతియుత వాతావరణం లో ఖండిస్తూ ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మరణించిన కుటుంబ సభ్యులందరికీ టి ఎన్జీవోస్ పక్షాన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని గంగారం, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా సహాధ్యక్షులు పెద్దోళ్ల నాగరాజు, కోశాధికారి దినేష్ బాబు, టిఎన్జీవో అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, భీమ్గల్ యూనిట్ అధ్యక్షుడు సృజన్ కుమార్, బోధన్ యూనిట్ అధ్యక్షుడు రాజశేఖర్, సర్వే యూనిట్ జిల్లా కార్యదర్శి సతీష్ కుమార్, ఎస్సారెస్పీ యూనిట్ అధ్యక్షుడు ప్రవీణ్ రాజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు అతిక్ అహ్మద్, మంజుల, జాఫర్ హుస్సేన్, మహేందర్, పద్మ, ఇందిర, ప్రకాష్, లక్ష్మీనారాయణ, భూమయ్య, గీతారెడ్డి, విజయలక్ష్మి, శ్రీ వేణి, పారిజాతం, సునీల్, స్వామి, క్లాస్ ఫోర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, వీరేందర్ సింగ్, వివిధ శాఖల ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు, వివిధ శాఖల ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఫేర్వెల్ పార్టీ

### పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండలంలోని గౌరారం గ్రామంలోని ఎక్కకుంట తండా ఎంపీపీ ఎస్ స్కూల్ లో యాన్యువల్ డే సందర్భంగా ఫేర్వెల్ పార్టీ నిర్వహించరు. అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు మేల్డే లక్ష్మన్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఎండాకాలం సెలవుల్లో ఇంటి వద్ద ఉండి జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఐదవ తరగతి చదివి పై చదువుల కొరకు స్కూల్ ని వదిలి వెళుతున్న విద్యార్థులకు బాగా చదువుకొని మంచి పేరు సంపాదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మదన్, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు



- సమ్మెకు మద్దతు తెలిపిన విద్యార్థులు
- సమ్మెలో ఉగ్రదాడికి నిరసనగా ర్యాలీ

## 2వ రోజు కొనసాగిన నిరవధిక సమ్మె

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో పార్ట్ టైం అధ్యాపకులు చేపట్టిన నిరోధిక సమ్మె రెండో రోజుకు చేరింది. నిరవధిక సమ్మెలో భాగంగా పార్ట్ టైం అధ్యాపకుల ఆధ్వర్యంలో మంగళవారం కాశ్మీర్ పహాల్గావ్ లో జరిగిన ఉగ్ర దాడిని నిరసిస్తూ విద్యార్థులతో క్యాంపస్ ఆవరణలో ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విశ్వవిద్యాలయాలలో తమ సర్వీసులకు వెయిటేజీ ఇవ్వాలన్నారు. వెంటనే తమకు మినిమం టైమ్స్ స్కేల్ అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం తమ న్యాయమైన పోరాటాన్ని గుర్తించి తక్షణమే తమకు న్యాయం చేయాలని పార్ట్ అధ్యాపకులు కోరారు.

### ఎమ్మెల్యేకు వినతి పత్రం

పార్ట్ టైం అధ్యాపకులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కి వినతి పత్రం అందించారు. మీ న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని ఎమ్మెల్యే అన్నారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర యూనివర్సిటీల జాయింట్ సెక్రెటరీ డా. ఇంద్రకరణ్ రెడ్డి, డా. కనకయ్య, డా. శ్రీను కేతవాత్, డా. రమేష్, డా.శ్రీకాంత్ గౌడ్, డా. పోతన, డా.వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

### చేద్మల్ తండాలో జీవన్ సింగ్ కుటుంబ సభ్యులను పరామర్శ

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండలంలోని చేద్మల్ తాండ కు చెందిన మాజీ సర్పంచ్ మండు మురారి సోదరుడు మండు జీవన్ సింగ్ మూడు రోజుల క్రితం మరణించారు. ఈ సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, జీవన్ సింగ్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలు తనిఖీ చేసిన ఎంపీడీవో రాజేశ్వర్

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండల కేంద్రంలో బుధవారం రోజు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలు స్థానిక ఎంపిడిఓ రాజేశ్వర్ తనిఖీ చేశారు..ఈ సందర్భంగా అయినా మాట్లాడుతూ.. అర్హుల జాబితాలో ఉన్న వారు ఇండ్లు నిర్మించుకునేందుకు సిద్ధంగా ఉన్నారా లేరా వారు ఇప్పుడు ఎక్కడ నివసిస్తున్నారు అనే విషయాలు తనిఖీ చేశారు.లబ్ధిదారులు మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇల్లును చూడాలని ఆయన సూచించారు.. ఈ కార్యక్రమం లో ఆయన వెంట సిబ్బంది తిరుపతి, పంచాయతీ సిబ్బంది వంశీ , రవి ఉన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



పలు వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి . రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు. వర్ని మండలం సేవాలాల్ తండా శ్రీ బాణోత్ సరిచంద్ నాయక్ గారి సోదరి ప్రియాంక - నరేష్ లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. బాన్సువాడ పట్టణం భారత్ గార్డెన్ లో హాజీపూర్ గ్రామస్తులు బోరంచ శోభ - కాశిరెడ్డి ల కుమారుడు యోగేష్ రెడ్డి - ప్రతిభ లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.పోచారం వెంట ఆయా మండలాల ప్రజాప్రతినిధులు నాయకులు ఉన్నారు.

## ముందస్తు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి

- వేసవికాలం దృష్ట్యా పిల్లలకు తగు సూచనలు
- గౌరారం కలాన్ లో పిల్లలకు ప్రోగ్రెస్ కార్డ్ అందజేత




టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండలంలోని జువ్వడి గ్రామంలో బుధవారం మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో నిర్వహించిన ముందస్తు ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేపటి నుండి మొదలయ్యే వేసవి సెలవులలో పిల్లలను జాగ్రత్తగా ఉంచాలని, వచ్చే విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తెలియజేశారు. అంతేకాకుండా మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల గౌరారం కలాన్లో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం పిల్లలకు ప్రోగ్రెస్ కార్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి పాఠశాల హెడ్మాస్టర్ ప్రకాష్,గౌరారం రాములు, పాఠశాల ఉపాధ్యాయులు రామారావు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో చిన్నపిల్లలకు కంటి వైద్య పరీక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి



గాంధారి మండలంలోని ముద్దేల్లి గ్రామంలో బుధవారం రోజు అంగన్వాడి టు కేంద్రంలో చిన్న పిల్లలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు అప్తాల్మిక్ డాక్టర్ హరికిషన్, గౌతమి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, దృష్టిలోపం ఉన్న పిల్లలను గుర్తిస్తున్నట్లు తెలిపారు. మెల కన్ను లోపాలు ఉన్న చిన్నపిల్లలను గుర్తించి జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు

TIMES OF VARTHA (24-04-2025)MADKAMA_times of varha main (13-2).qxd 4/24/2025 6:50 AM Page 7



# వ్యవసాయ కార్మికుల సమగ్ర చట్టాన్ని అమలు చేయాలి

**జీవనాభృతి సంవత్సరానికి రూ.12000 అమలు చేయాలి**

**రెండు మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న ఉ పాధి కార్మికుల డబ్బులు విడుదల చేయాలి**

**అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నిజామాబాద్ రూరల్ కామారెడ్డి జిల్లా సంయుక్త ఉపాధ్యక్షుడు బి. కిషోర్ డిమాండ్..**




టైమ్ ఆఫ్ వార్త – సదాశివనగర్

దేశవ్యాప్తంగా 60% మంది వ్యవసాయంపైన ఆధారపడి బ్రతుకుతున్నారు. ఇందులో85% మంది చిన్న సన్నకారు రైతులు. మొత్తం రైతుల్లో 50%కి పైగా వ్యవసాయ కూలీలు ఉన్నారు. తెలంగాణ రాష్ట్రంలో55% పైగా వ్యవసాయ కూలీలుఉన్నారు. వీరికి ఏడాది పొడవునా పని దొరకడం లేదు. పని దొరికిన కూలితో కుటుంబం నడవక. పొట్ట చేత పట్టుకొని పట్టణాలకు వలస వెళ్లి. అక్కడ మున్సిపాలిటీ కార్మికులుగా డ్రైనేజీల్లో పనిచేస్తున్న పరిస్థితి వ్యవసాయ కార్మికులకు నెలకొంది అని ఆయన అన్నారు. గ్రామాల్లో ఉ పాధి పనికి వెళ్తే సరైన కూలీ చెల్లించకపోగా. కూలి డబ్బులు సకాలంలో రావడం లేదన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల్లో భాగంగా వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12 వేలు జీవనాభృతి ఇస్తానని హామీని తుంగలోతొక్కి. వ్యవసాయ కార్మికులను మోసం చేసే ప్రయత్నం చేస్తుంది అంబానీ అదానీ లాంటి బడా పారిశ్రామిక వేత్తలకు వేలకోట్ల రుణాలు మాఫీ చేస్తున్నాయి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు. కానీ వ్యవసాయ కూలీలను పట్టించుకున్న నాధుడే లేడు అని ఆయన అన్నారు. సమగ్ర కార్మిక చట్టాన్ని రూపొందించి3 ఎకరాల లోపు భూమి కలిగిన వారిని వ్యవసాయ కార్మికులుగా గుర్తించాలని.గీత, చేనేత, బీడీ కార్మికులకు ఇస్తున్న నెల పెన్షన్ రూ .2000/- ప్రకారంగా రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం కూలీలకు నెలకు రూ "2000/- ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.3 నెలలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల డబ్బులను వెంటనే విడుదల చేయాలని ఆయన అన్నారు లేనిపక్షంలో తాసిల్దార్ కార్యాలయం. ఎంపీడీఓ కార్యాలయం. కలెక్టర్ ఆఫీస్ ఉపాధి కార్మికులతో ముట్టడిస్తామని. ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రకాష్, కిషోర్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు జి. సురేష్ పాల్గొన్నారు

# సిడిపిఓకు సిఐటియు నాయకుల వినతి పత్రం సమర్పణ..

టైల్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్స్వాడ సిడిపిఓ కి సిఐటియు నాయకులు, అంగన్వాడీ టీచర్లు బుధవారం వినతి పత్రం సమర్పించారు. అంగన్వాడీలకు మే నెల అంతా సెలవులు ఇవ్వాలని కోరుతూ ఈనెల 24న కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నా జయప్రదం చేయాలనిపేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఖలీల్ మాట్లాడుతూ ఎండలు తీర్వంగ పెరిగినందుకు దాదాపు 42 డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగినందున ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా అంగన్వాడీలకు మే నెల అంతా అంగన్వాడీ టీచర్స్. మినీ టీచర్స్. హెల్పర్స్ లకు మే నెల అంతా సెలవు ఇవ్వాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 24 నాడు కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నా విజయవంతం చేయాలని. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ప్రతి ఒక్క. అంగన్వాడీ టీచర్స్ మినీ టీచర్స్. హెల్పర్స్ అక్కలందరికీ విజ్ఞప్తి చేశారు.ములుగు జిల్లాలో జరిగిన పోషణ పక్కవాడు కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు. ఐ సి డి ఎస్. శాఖ మంత్రివర్యులు. సీతక్క . అంగన్వాడీలను ఉద్దేశించి మాట్లాడుతూ. మే నెల ప్రభుత్వ పాఠశాల తో పాటు అంగన్వాడీలకు కూడా మే నెల అంతా సెలవు ఇస్తామని అంగన్వాడీలకు ఇచ్చిన హామీని అమలు చేస్తూ మే నెల అంతా సెలవుదినంగా సర్కులర్ వెంటనే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మన పక్కనే ఉన్న కర్ణాటక ప్రభుత్వం మే నెల అంతా సెలవుగా ప్రకటిస్తూ సర్కులర్ జారీ చేసిందని, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి అధ్యక్షురాలు మహాదేవి, రాధా, శివగంగ, వజ్ర ,తదిదారులు పాల్గొన్నారు.



# ఐసిడిఎస్ బాన్సువాడ ఆధ్వర్యంలో పోషణ పక్షం వారోత్సవాలు..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ ప్రాజెక్ట్ పరిధిలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళా , శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిని ప్రమీల పాల్గొనడం జరిగింది ., గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన పోషకాహారం 0 నుండి 6 సంవత్సరాల పిల్లలకు ఇవ్వవలసి పోషకాహారం మొదలగు అంశములపై అవగాహన కల్పించడం జరిగింది, సిడిపిఓ సౌభాగ్య తోపాటు బాన్సువాడ ఎంపీ డివో, యూనిసెఫ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ మోహన్ ,నరేందర్ ఎమ్ ఎల్ హెచ్ పి బీర్కూర్ , పోషన్ అభియాన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ప్రియ, సూపర్వైజర్ లు పాల్గొనడం జరిగింది.

# బోర్లం ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం...

## పాల్గొన్న జిల్లా ఇంచార్జ్ విద్యాధికారి అశోక్....

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం ప్రాథమిక పాఠశాలలో బుధవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లా ఇన్చార్జి విద్యాధికారి అశోక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డి ఈ ఓ అశోక్ తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ వేసవి సెలవుల్లో ఇంటి వద్ద చదువడం, రాయడం అనేది నిరంతరం చేసేవిధంగా చూడాలని, టీవీ లకు సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచాలని,వాటి వల్లనే విద్యార్థుల చురుకుదనం తగ్గుతుందని, చదువే విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయిస్తుందని అందుకే తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించాలని, తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల కోసం మౌలిక వసతులు కల్పిస్తుందని వాటన్నిటినీ సక్రమంగాఉపయోగించు కోవాలన్నారు. అనంతరం 1వ తరగతి నుండి 5తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ చేతులమీదుగా ప్రగతి పట్టాలను విద్యార్థులకు అందజేశారు. అనంతరంవిద్యార్థులనువారితల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరమణ ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు గోపి ఉ పాధ్యాయులు అయ్యల సంతోష్, చైతన్య, సత్యనారాయణ, తదితరులు, ఉన్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు కిట్ల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:




బాన్సువాడ భవిత కేంద్రం ద్వారా దివ్యాంగ విద్యార్థులకు 10 టి.ఎల్.ఎమ్ కిట్లను , మూడు సిపి చైర్ డీలక్స్ లను బాన్సువాడ మండల విద్యాధికారి నాగేశ్వర్ రావు సార్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ గంగాధర్ , స్పెషల్ ఎడ్యుకేటర్ తోట వసంత్ కుమార్, అందే అనిల్, వెంకట పద్మ, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యం జీవన్ చంద్ర

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం లోని ఓ మారుమూల గ్రామంలో మట్టిలో మాణిక్యంలా మెరిశాడు కాదేపురం జీవన్ చంద్ర. కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ నియోజకవర్గంలో గల బీర్కూర్ మండలానికి చివరి గ్రామం బరంగ్ ఏడ్గి. ఈ గ్రామం కామారెడ్డి -నిజామాబాద్ రెండు జిల్లాలకు సరిహద్దు గ్రామం. ఆ గ్రామంలోని వ్యవసాయ కూలీలైన కాదేపురం చిన్న గంగాధర్ – అనిత దంపతుల ఏకైక కుమారుడు జీవన్ చంద్ర. ఈయన బీర్కూర్ మండల కేంద్రంలోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో 4వ తరగతి వరకు చదువుకొని, ప్రభుత్వం నిరుపేద దళిత విద్యార్థులకు చేయూతను అందించే బెస్ట్ అవలేబుల్ పథకంలో నస్రుల్లాబాద్ మండలంలోని బొమ్మన్ దేవ్ పల్లి చౌరస్తాలో గల శ్రీ వెంకట సాయి విద్యానికేతన్ లో 5వ తరగతి నుండి 8వ తరగతి వరకు చదువుకున్నాడు. అనంతరం బీర్కూర్ మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ 10వ తరగతులను అభ్యసించాడు. తదనంతరం బోధన్ మండలంలోని బెల్లాల్ గ్రామ శివారులో గల తెలంగాణ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి మంగళవారం విడుదల చేసిన ఫలితాలలో 916 మార్కులను సాధించి, ఇటు తల్లిదండ్రులకు అదేవిధంగా బరంగ్ ఏడ్గి గ్రామానికి అటు చదువుకున్న కళాశాలకు వన్నె తెచ్చాడు. ఇలాంటి ఆణిముత్యం మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# పిడిసెట్‌లో ఆల్ ఇండియా 17 వ ర్యాంక్ సాధించిన దొంతు సుచారిత

టైమ్స్ ఆఫ్ వార్త – బిక్కనూర్



బిక్కనూర్ మండలం పెద్దమల్ల రెడ్డి గ్రామానికి చెందిన దొంతు సుచరిత హాల్ టికెట్ నెంబర్ (25000025) పీడీ సెట్ లో ఆల్ ఇండియా 17వ ర్యాంకు సాధించారు. డాక్టర్ సుచరిత పదవ తరగతి వరకు రామాయంపేటలోని మంజీరా విద్యాలయం హై స్కూల్ లో చదివి డివిజన్ 1st సాధించింది. ఇంటర్మీడియట్ హైదరాబాద్ లోని నారాయణ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ లో చదివి 2015 లో జరిగిన ఎంసెట్ పరీక్షలలో 249 ర్యాంక్ సాధించి వరంగల్ లోని కాకతీయ మెడికల్ కాలేజ్ లో ఎంబిబిఎస్ పూర్తి చేసింది. పీజీ మహారాజ్ సుహేల్ దేవ్ మెడికల్ కాలేజ్ , కింగ్ జార్జ్ మెడికల్ యూనివర్సిటీ, లక్నో లో పూర్తి చేసింది. ఈ సందర్భంగా ఆమెకు తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

# విజేతలకు బహుమతులు ప్రధానం..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:




బాన్సువాడ పట్టణం పరిధిలోని వినాయకనగర్ ప్రభుత్వ పాఠశాలలో భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన పెయింటింగ్, వ్యాస రచన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ బహుమతులను జంగం వినోద్ కుమార్ డొనేట్ చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు పాఠశాలఉపాధ్యాయులు, స్థానిక మాజీ కౌన్సిలర్ వెంకటేష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, మాలమహానాడు సభ్యులు మళ్ళూరి సాయిలు, గంగాధర్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు సుధీర్, జనగాం వినోద్ కుమార్, లక్ష్మికాంత్, జైపాల్, అనిల్, తదితరులు, పాల్గొన్నారు.

# వంగూరికి నివాళి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని గాంధీనగర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగూరి రమేష్ తండ్రి వంగూరి నాగభూషణం ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆయన దశ దిన కార్యక్రమానికి హాజరై చిత్ర పటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుఅంబటి శాంతయ్య ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మదుపల్లి భాస్కర్ గౌడ్ చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు షేక్ ఖాసిం ,మాజీ ఎంపీటీసీ ఓర్స్ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# బాన్స్ వాడ పట్టణ అంబేద్కర్ సంఘం సభ్యుడు గైని రాజశేఖర్

## శుభకార్యంలో పాల్గొన్న బోర్లం దళిత సంఘం నాయకులు




టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

పాత బాన్సువాడ లో గైని బశవ్వ క్రీస్తు రాజు కుమారుడు రాజశేఖర్ వివాహ వేడుకల్లో పాల్గొని ఆ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసిన బోర్లం గ్రామ మాల మహానాడు మరియు అంబేద్కర్ సంఘ సభ్యులు. ఈకార్యక్రమంలో మాల కుల సంఘం అధ్యక్షులు బేగరి కొత్తపల్లి సాయిలు, బోర్లం మాల మహానాడు అధ్యక్షులు డాక్టర్ సాయిలు, యూత్ పవర్ సొసైటీ అధ్యక్షులు మన్నే ఐకెపి సాయిలు,అంబేద్కర్ సంఘం డివిజన్ నాయకులు మన్నే చిన్న సాయిలు, మన్నె నాగభూషణం, మన్నె సురేష్,చిన్న మన్యోల్లా సాయిలు, బేగరి బసవయ్య, గున్కుల్ రాములు, తదితరులు, పాల్గొన్నారు.

# వివాహ శుభకార్యంలో పాల్గొన్న బోర్లం గ్రామ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామానికి చెందిన కుమ్మరి అంజవ్వ క్రీస్తు బసవయ్య కుమారుని వివాహం బాన్సువాడ మీనా గార్డెన్ లో జరిగిన పెళ్లి వేడుకల్లో పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ దంపతులను ఆశీర్వదించిన బాన్సువాడ మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులుటి .రాజేశ్వర్ గౌడ్, మన్నె చిన్న సాయిలు, గోపన్ పల్లి సాయిలు, మాజీ వార్డ్ సభ్యులు చిట్టెంపల్లి కృష్ణ, బోర్లం గ్రామస్తులు వడ్ల వెంకటేశం, మద్ది లచ్చయ్య, కుమ్మరి నారాయణ, తదితరులు, పాల్గొన్నారు.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
24-04-2025
8

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

### మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని మత్కేపల్లి గ్రామంలోని మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కచే సిఫార్సు చేయబడిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మత్కేపల్లి గ్రామానికి చెందినపగడాల పాపయ్య 20,000, పగడాల వంశీ 16,000 చింతకాని మండలం కాంగ్రెస్ నాయకులు చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగింది.కార్యక్రమంలో చింతకాని మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంచం కోటేశ్వరరావు మండల ఉపాధ్యక్షుడు బోల్లకొండ రామారావు సొసైటీ డైరెక్టర్ వలమల రామారావు,తిరుపతి అంజయ్య ,యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గోద ప్రసాద్ ,నర్సంశెట్టి శ్రీనివాసరావు ,గోద వెంకన్న యువజన కాంగ్రెస్ నాయకుడు బండి ఉపేందర్ ,పగడాల రమేష్ ,ఉల్లిబోయిన వెంకటేశ్వరరావు మొదలగువారు పాల్గొన్నారు

## శిథిలావస్థలో ఉన్న శివాలయము పునర్నిర్మాణం...

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండలంలో మత్కేపల్లి నామవరం గ్రామంలో మున్నేటి ఒడ్డున ఉన్నటువంటి అతి పురాతన సుమారు 300 పైగా సంవత్సరాల క్రితం నిర్మించబడి శిథిలావస్థలో ఉన్న శివాలయము పునర్నిర్మాణం, రేకుల షెడ్ల నిర్మాణం మొదలగు పనులు పూర్తి జరిగినాయి. ప్రహరీ గోడ నిర్మాణాలు, ఫ్లోరింగ్లు పూర్తి అయినాయి.

## నాగులవంచలో భూభారతి చట్టం గురించి రైతులకు అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



గురువారం చింతకాని మండలం నాగులవంచ గ్రామంలోని వి.వి.సి ఫంక్షన్ హాల్ నందు ఉదయం 09:00 గంటలకు ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో భూభారతి చట్టం గురించి రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ , రెవిన్యూ అధికారులు.విచ్చేయుచున్నారు.కార్యక్రమంలో రైతులందరికి భూభారతి చట్టం లోని కీలక అంశాలు, రికార్డు లలో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ ,మ్యుటేషన్, వారసత్వం గా వచ్చిన భూములకు మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి రిజిస్ట్రేషన్, సాధాబైనామాల క్రమబద్దీకరణ, పట్టాదారు పాసుపుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ, గ్రామ రెవిన్యూ రికార్డులు తదితర అంశాలు క్లుప్తంగా వివరించడం జరుగుతుంది.

## వంకాయలపాటి ట్రస్ట్ తరపున బహుమతుల ప్రధానం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



నాగులంచ ప్రాథమిక పాఠశాలలోజరిగిన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశంలో వితరణశీలి వంకాయలపాటి సత్యనారాయణ పాల్గొన్నారు. వేసవి సెలవులలో విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు తీసుకోవల్సిన జాగ్రత్తలు,పిల్లలతో వ్యవహరించాలని తీరు గురించిన విషయాలు ప్రధానోపాధ్యాయులు చర్చించారు. అనంతరం అత్యంత ప్రతిభ, హాజరు శాతం ఎక్కువ కనబరిచిన విద్యార్థులకు వంకాయలపాటి సీతయ్య ట్రస్టు తరపున వంకాయలపాటి సత్యనారాయణ ప్రథమ బహుమతిగా రూ.251,ద్వితీయ బహుమతిగా రూ.201. నగదు బహుకరించినారు. మొత్తం 15 మందికి బహుమతి ప్రధానం చేశారు. ఇలా అనేకసార్లు వివిధ రకాలుగా సహాయ సహకారాలు అందించిన ట్రస్టు వారికి ప్రధానోపాధ్యాయులు వలపర్ల కృష్ణ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో నలభై మంది తల్లిదండ్రులకు వారి పిల్లల యొక్క విద్యార్థి ప్రగతి పత్రాలు ఉపాధ్యాయులు అందచేయడంజరిగినది.

## బస్తీలు, కాలనీల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు కృషి

### పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ

### ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది గాంధీ

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గం లో బస్తీలు, కాలనీల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. నియోజకవర్గం పరిధిలోని ధీనబంధుకాలనీలో సుమారు రూ.30 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు బుధవారం ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. బస్తీలు, కాలనీల్లో మౌలిక వసతులు కల్పించేందుకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడ రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలతో సకాలంలో పూర్తయ్యేలా శ్రద్ధ తీసుకుంటున్నట్లు గాంధీ చెప్పారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కాలనీ అధ్యక్షుడు ఎం.మహేందర్ నాయక్, నాయినేని చంద్రకాంత్ రావు, సంజీవరెడ్డి, వెంకటేశ్వరశెట్టి, దత్తులూరి అశోక్, వార్డ్ మెంబర్ వెంకటయ్య, మహేష్, ఇబ్రహీం, సత్తిరెడ్డి, అనిల్, లక్ష్మయ్య, పెద్దసంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ తాజ్‌మహల్ సందర్శన

అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ తన కుటుంబంతో కలిసి బుధవారం తాజ్‌మహల్‌ను సందర్శించారు. భార్య ఉష, ముగ్గురు కొడుకులు ఎవాన్, వివేక్, కుమార్తె మిరాబెల్ కూడా జెడి వాన్స్ వెంట ఉన్నారు. ఈ కుటుంబం భారత్‌లో నాలుగు రోజుల పర్యటనకు విచ్చేశారు. " తాజ్‌మహల్ అద్భుతం.నిజమైన ప్రేమకు వీలునామా. భారత దేశానికి మానవ చతురతతో కూడిన నివాళి. " అని వాన్స్ తన విజిటర్ డైరీలో తాజ్ మహల్ సందర్శన తరువాత రాసుకొచ్చారు.బుధవారం రాజస్థాన్ లోని జైపూర్ నుంచి ఆగ్రా విమానాశ్రయానికి జేడీ వాన్స్ కుటుంబం చేరుకుంది. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, అధికారులు వారికి స్వాగతం పలికారు. " గౌరవనీయులైన అమెరికా ఉపాధ్యక్షుడు . జేడీ వాన్స్, వారి కుటుంబానికి కాలాతీతమైన భక్తికి, ఉత్సాహభరితమైన, ఆధ్యాత్మిక వారసత్వ సంప్రదాయ పవిత్రభూమి ఉత్తరప్రదేశ్ ఘనంగా స్వాగతం పలుకుతోంది " అని యోగి ఆదిత్యనాథ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆగ్రాలో తాజ్‌మహల్ సందర్శన తరువాత వాన్స్ కుటుంబం జైపూర్‌కు తిరిగి వెళ్లిపోయారు.

## ఇంటర్ ఎం ఈ సి ఫలితాలలో సత్తా చాటిన మాస్టర్ మైండ్స్

### 987 మార్కులతో రాష్ట్ర ర్యాంక్ సాధించిన కౌశిక్ గౌడ్

### మొదటి, ద్వితీయ సంవత్సరాల ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



G. KOUSHIK GOUD
HT NO. 2560206484 SR INTER 987



ఇంటర్మీడియట్ ఎం ఇ సి విభాగంలో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు ఈ ఏడాది కూడా సత్తా చాటారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది ద్వితీయ, మొదటి సంవత్సరం ఫలితాలలో తమ ఆధిక్యతను ప్రదర్శించారు. కామర్స్ విభాగంలో ప్రతి సంవత్సరం రాష్ట్రంలో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు అత్యధిక మార్కులను సాధిస్తున్నారు. ఈ ఏడాది ద్వితీయ సంవత్సర ఫలితాలలో 987 మార్కులతో గడ్డమీది కౌశిక్ గౌడ్ మొదటి స్థానంలో నిలిచారు. మొదటి సంవత్సర ఫలితాలలో కే.గాయత్రి వర్ధిని, గౌరీష్, ఎమ్మెస్ ఎస్ ఎస్ వి సహిష్ణు లు 500 మార్కులకు గాను 495 సాధించారు. రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థులను మాస్టర్ మైండ్స్ అమీర్ పేట్ జోన్ అడ్మిన్ ఇంచార్జ్ ఎస్ ఎం వలి, కళాశాల అకాడమిక్ ప్రిన్సిపల్ అశోక్ కుమార్ లు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా ఎంఈసిలో రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన ఘనత మాస్టర్ మైండ్స్ కి దక్కుతుందన్నారు. ఎంఎస్సీ గ్రూపులో తమ కళాశాలకు సాటి లేదని మరోమారు నిరూపితమైందన్నారు. క్రమశిక్షణ, నిబద్ధతతో కూడిన విద్యాబోధన వల్లే ఉత్తమ ఫలితాలు సాధించామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

## ప్రధమవర్ధంతిలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం వైస్ ఎంపీపీ రాజు నాయక్ తల్లి అంగోత్ పట్టుప్రధమవర్ధంతి కార్యక్రమం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు నర్రి నర్సింహా. జిల్లా నాయకులు కూసుకుంట్ల సత్తిరెడ్డి. మాజీ ఎంపీటీసీ శివరాత్రి సాగర్, మాజీ సింగల్విండో చైర్మన్ మురళిందర్ రెడ్డి,మన్నే ఇంద్రసేన రెడ్డి రాచకొండ గిరి,తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపాక పద్మశాలి కుల సంఘంలో కార్యవర్గ సభ్యుడిగా పోటీ చేస్తున్న వర్కాల వెంకటేశం



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం పుట్టపాక పద్మశాలి కుల సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా 27 /4 /25 రోజున జరిగే పద్మశాలి కుల సంఘం ఎలక్షన్ లో కార్యవర్గ సభ్యునిగా గడపగడప ప్రచారంలో భాగంగా క్రమ సంఖ్య 13 బీరువా గుర్తుపై ఓటు వేసి అత్యధిక ఓట్లు మెజార్టీతో గెలిపించాలని కోరిన వర్కాల వెంకటేశం. ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న బింగి నరసింహారావు. బండారు తిరుపతిరావు. చిలుకూరి వెంకటేశం. పొట్టబత్తిని శ్రీను. దామర్ల వాసు. కర్నాటి శ్రీనివాసులు. గోలి సాంబయ్య. భావనారాయణ. నారాయణ నారాయణ. తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాద దాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల నిరసన

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



సదాశివ నగర్ మండలంలోని పద్మాజి వాడ ఎక్స్ రోడ్ చౌరస్తాలో బుధవారం రోజు పహాల్గామ్ ఉగ్రవాద దాడిని ఖండిస్తూ కోవత్తులతో నిరాశన వ్యక్తం చేశారు. ఈ ఘటన దిగ్భ్రాంతిని కలిగించిందని తెలియజేశారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు . క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఉగ్రవాదుల దాడికి నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



జమ్మూ కాశ్మీర్లో పాల్కహంలో జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా బుధవారం రాత్రి బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా ఉగ్ర వాదుల దాడిని నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ దాడిలో మరణించిన వారికి కొవ్వొత్తులు వెలిగించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కశ్మీర్లో టూరిస్ట్ కోసం వెళ్లిన హిందువులపై దాడి చేయడం ఏమైనా చర్య అని అన్నారు. ఉగ్రవాదుల దాడిపై సమగ్ర స్థాయిలో విచారణ చేపట్టి, దోషులను గుర్తించి ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ హిందూ సంఘాల ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

## వివాహ శుభకార్యంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



భువనగిరి యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం దర్మోజీ గూడ జయ కన్వెన్షన్ హాలో జరిగిన.సంస్థాన్ నారాణపురం మండల ప్రజా జ్యోతి రిపోర్టర్ సిలివేరు వీరేశం కూతురి పెండ్లి వేడుకలో పాల్గొని నూతన దంప తులు. ప్రణిత దినేష్ నుఆశీర్వ దించిన. కాంగ్రెస్ ఇబ్రహీం పట్నం నియోజకవర్గం. సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్యగౌడ్, మునుగోడు నియోజకవర్గం మైనార్టీనాయకుడు. యండి.రహీంషరీఫ్, మంచాల మండలం వైయస్ అర్ యువసేన నాయకుడు. లొంగరి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
24-04-2025



# ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

- ప్రజాపాలనలో రైతే రాజు
- ప్రారంభించిన కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య





**వర్ధన్నపేట,23ఏప్రిల్,టైమ్స్ ఆఫ్ వార్త:**

ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య లు ఐకెపి సెంటర్ నిర్వహకులు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ప్రారంభించారు. బుధవారం నల్లబెల్లి గ్రామంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రభుత్వ పాఠశాల సమీపంలో మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు లు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ...రైతు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. రెండు అతి ముఖ్యమైన పథకాల ద్వారా రైతులకు, పేద ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని, సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్, రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలని అన్నారు. 25లక్షల మంది రైతులకు ఒక ఏడాదిలోనే రూ.21వేల కోట్ల రుణ మాఫీ చేయడంతో పాటు ఉచిత కరెంట్, రైతు భరోసా, రూ.500 బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని ఆనందం వ్యక్తం చేశారు. దేశంలోనే ఏ రాష్ట్రం కూడా అమలు చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని అన్నారు. అందుకోసమే ప్రభుత్వం రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కొని, మళ్ళీ మనకే ఆ సన్న బియ్యంను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని తెలిపారు. అందుకు రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని, కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. తేమ 17శాతం ఉండాలని, బస్తా 41కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని, దళారుల వద్దకు వెళ్లి నష్టపోవద్దని సూచించారు. ఇంత గొప్ప ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై మీ అందరి ఆశీస్సులు, దీవెనలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, జక్కి గోపాల్, మార్కెట్ డైరెక్టర్ మల్యాల దేవేందర్, జిల్లా యూత్ నాయకులు బిర్రు రాజు, యూత్ కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికాయల దిలీప్, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ బిర్రు చంద్రయ్య, బిర్రు యాకయ్య, సోమల కుమార్, పురుగుజ కవిత, అంబాల యాకాంత, కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరగోని యాదగిరి, బిర్రు భాస్కర్, బిర్రు చందర్, తాటికాయల నాగరాజు, రైతులు, ఏఈఓ శిరీష, ఏపీఎం వేణు, మార్కెట్ పి.ఆర్.పి. భాగ్యలక్ష్మి, సిరివెన్నెల వివో ఇన్చార్జి బిర్రు సరిత, బి.కే అనిత, కమిటీ సభ్యులు పుశమ్మ, శ్రీలత, వనిత, రాజకుమారి, పావని, శ్రావణి, గ్రామ రైతులు, ప్రజలు, ఐకేపీ నిర్వాకులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పహాల్గాంలో ఉగ్రవాదుల దాడికి నిరసనగా ర్యాలీ..

## ఉగ్రవాదం నశించాలి, మానవత్వం వర్ధిల్లాలి..

## సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ డివిజన్ పరిధిలోని, రాజు కాలనీ లో ఉగ్రవాదులు, పహాల్గాంలో పర్యటనకు వచ్చిన అమాయక ప్రజలపై దాడి చేయడం అమానుష చర్య అన్నారు. ఈ మేరకు కాశ్మీర్ చల్లని అందాలను చూసేందుకు వచ్చిన 27 మందిని చంపిన ఉగ్రవాదులు దుర్మార్గంగా అమాక ప్రజానంపై కాల్పులు జరపడం బాధకారమని ఆవేదన వ్యక్తం చేసారు. దానికి నిరసనగా కోవత్తుల ర్యాలీ నిర్వహించారు. సిబిర్ నగర్ నుండి గాంధీ విగ్రహం వరకు ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ అయన మాట్లాడుతు ఉగ్రవాదులను ఇండియా ఆర్మీ పట్టుకుంటుందని అన్నారు. ఉగ్రవాదుల చేతిలో మరణించిన వారికీ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ వైపల్యం స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. దేశంలో 1.80మంది ఆర్మీ లను భర్తీ చేసుకోవాలని చేయలేదు. దాడుల సమయంలో ఆర్మీ వాళ్లు ఉంటే ఇంత దారుణం కాకుండా ఉండేదని ఆవేదన వ్యక్తం చేసారు. కేంద్ర ప్రభుత్వ వైపల్యం ఉందని దానికి కేంద హెూం మినిస్టర్ అమిత్ బాధ్యతగా భవిస్తూ రాజీనామా చేయాలని అన్నారు. మతోన్మాదం తల కేక్కి ఇలాంటి పిరికి చర్యలకు దిగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కమిటి సభ్యులు పి. శంకర్, సీనియర్ నాయకులు జగన్, మహిళ నాయకురాలు జి. సుగుణ, భాగ్యలక్ష్మి, ఉమా రాణి, రాజ్యలక్ష్మి, శ్యామల, రాజు తదితరులు పాల్గొన్నారు..

# సిఐఐ తెలంగాణ శాఖ చైర్మన్ శివ ప్రసాద్ రెడ్డి ని అభినందించిన ట్రాపసా

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



కాన్ఫడరేషన్ అఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ ) తెలంగాణ రాష్ట్ర శాఖ కు చైర్మన్ గా ఎన్నికైన రాచమల్లు ఫోర్జింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్. శివ ప్రసాద్ రెడ్డి ని ట్రాపసా సభ్యులు, గాంధీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. బుధవారం రంగారెడ్డి నగర్ లో ని ఆయన కంపెనీ లో శివ ప్రసాద్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివ ప్రసాద్ రెడ్డి చేస్తున్న సేవలను కొనియాడారు. 40 సంత్సరాలు గా రక్షణ రంగం, అంతరిక్ష విడి బాగాలను తయారు చేసే పరిశ్రమను నడిపిస్తూనే సమాజానికి సేవ చేస్తున్నారని అన్నారు. జిల్లా పరిషత్ గాంధీ నగర్ పాఠశాల అభివృద్ధి లో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. పాఠశాల లో విద్యా వాలంటీరలకు జీతాలు అందజేస్తున్న ఆయన గొప్ప వ్యక్తిత్వం గల వ్యక్తి అన్నారు. సామాజిక స్పృహ కలిగిన శివ ప్రసాద్ రెడ్డి సిఐఐ కి చైర్మన్ కావడం హర్షనీయం అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, గాంధీనగర్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాములు, యూటీఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జయసింహ రెడ్డి, , ట్రాపసా కుత్బుల్లాపూర్ అధ్యక్షులు వినోద్ జాదవ్, చైర్మన్ కొల వెంకటేష్, కోశాధికారి శ్రీశైలం, టియుడబ్ల్యూజె మేడ్చెల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, వైష్ణవి గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ నరసింహులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# రెగ్యులరైజేషన్ కోసం జేఎన్టీయూహెచ్ హైదరాబాదులో బైక్ ర్యాలీ..

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



రాష్ట్రంలోని ప్రఖ్యాత సాంకేతిక విశ్వవిద్యాలయమైనటువంటి జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీలో నేడు కాంట్రాక్టు అధ్యాపకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్నటువంటి 1176 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్ట్ నీ రెగ్యులరైజేషన్ చేస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వము ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత 16 నెలలు గడిచినా కూడా ఆ అంశముపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో కాంట్రాక్ట్ అధ్యాపకులు అభ్యంతరాలను వ్యక్తపరుస్తున్నారు అంతేకాకుండా ఏప్రిల్ 4 2025న, జీవో 21ని రాష్ట్ర ప్రభుత్వము విడుదల చేసింది. ఈ జీవో ప్రకారము విశ్వవిద్యాలయాలలో అధ్యాపకుల నియామకానికి సంబంధించి నియమ నిబంధనలని విడుదల చేయడం జరిగింది. ఈ నియమ నిబంధనలు ఏవైతే ఉన్నాయో అవి ఏఐసిటిఈ ఎన్సిటిఈ ఫార్మసీ యూజీసీ నిబంధనలకి అతీతంగా ఉండడం వలన 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్నటువంటి అధ్యాపకులు ఈ జీవోపై అభ్యంతరాలు వ్యక్తపరుస్తూ ఈనెల 19 నుండి అన్ని విశ్వవిద్యాలయాలలో సమ్మెకు పిలుపునిచ్చి కొనసాగిస్తున్నారు మరి ఈ ప్రభుత్వము ఇచ్చినటువంటి హామీని నియమ నిబంధనల ప్రకారము నియమించబడినటువంటి అధ్యాపకులు అందరినీ విద్యా అర్హతలు కలిగినటువంటి అధ్యాపకులు అందరినీ రెగ్యులరైజ్ చేస్తూ వారి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి లేనిపక్షంలో, అన్ని విశ్వవిద్యాలయాలలో, ఈ నిరవధిక సమ్మెని నిరాహారదీక్షగా మార్చి మేము ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పేసి ఈ ప్రభుత్వానికి మేము హెచ్చరిస్తున్నాము అసెంబ్లీ సాక్షిగా ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అసెంబ్లీలో ప్రస్తుత మంత్రి శ్రీధర్ బాబు అపోజిషన్ పార్టీలో ఉన్నప్పుడు మాకు రెగ్యులరేషన్ చేయాలని చెప్పేసి మాట్లాడడం జరిగింది మరి వారు ఇచ్చిన మాట ప్రకారము వారు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా మమ్మల్ని రెగ్యులరైజేషన్ చేసి వారు మాట నిలుపుకోవాలని కోరుకుంటున్నాము. జేఎన్టీయూహెచ్ లో బైక్ ర్యాలీ ద్వారా వారి నిరసన వ్యక్తపరుస్తూ అన్ని డిపార్ట్మెంట్లకు వారు బైకు ర్యాలీగా వెళ్లి వారు వారి ఆవేదనని వ్యక్తపరిచారు. ఈ ప్రభుత్వము నియమ నిబంధనల ద్వారా విశ్వవిద్యాలయాలలో కాంట్రాక్ట్ అధ్యాపకులుగా పనిచేస్తున్నారో వారిని రెగ్యులరైస్ చేస్తూ ఆ నియమ నిబంధనలకు అతీతంగా ఉన్నవారు ఎవరైనా ఉన్నట్లయితే వారికి బేసిక్ హెచ్ఆర్ఏ, డిఏ తో కూడినటువంటి 3% ఇంక్రిమెంట్స్ ని ఇచ్చి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.

# కీబోర్డ్ ప్లేయింగ్‌లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన చిన్నారులును అభినందించిన ఎమ్మెల్యే కృష్ణారావు



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

కెపిహెచ్ బి కాలనీలో నివాసం ఉంటున్న మేడిది లలిత కుమారి ..తన ఇద్దరు చిన్నారులు 8 సంవత్సరాల మేడిది లేషా ప్రజ్ఞ, 5 సంవత్సరాల మేడిది అభిజ్ఞ,లతో కలిసి గిన్నిస్ బుక్ ఆఫ్ ది వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బుధవారం తన క్యాంపు కార్యాలయంలో వారిని సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి చిన్న వయసులో ఈ రికార్డు నెలకొల్పడం ..అది మన నియోజకవర్గానికి చెందిన పిల్లలు కావడం ఎంతో సంతోషకరమని అన్నారు.. 18 దేశాలకు చెందిన కీబోర్డ్ సంగీత కళాకారులు పాల్గొన్న కార్యక్రమంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఈ అరుదైన రికార్డు సాధించడం గొప్పతనమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. డిసెంబర్ 1, 2024న గిన్నిస్ బుక్ ఆఫ్ ది వరల్డ్ రికార్డ్స్ సృష్టించడానికి హెూలీ మ్యూజిక్స్ స్కూల్ విద్యార్థులతో కలిసి గంట వ్యవధిలో ఇంస్టాగ్రామ్ వేదిక వీడియోలు అప్లోడ్ చేయగా.. లండన్ లోని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అధినేత మిస్టర్ రీఛర్జ్ స్టన్నింగ్ సంగీత కళాకారులను విజేతలుగా ప్రకటించి డిసెంబర్ 9, 2024న లండన్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా వారిని అభినందించారు ..ఏప్రిల్ 14 2025 సోమవారం వారికి హైదరాబాదులోని మణికొండలో జరిగిన వేడుకల్లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధి ఆనంద్ రాజేంద్రన్, హెూలేల్ మ్యూజిక్స్ స్కూల్ వ్యవస్థాపకులు ఆగస్టెన్ దండంగి సర్టిఫికెట్లు పథకాలు అందించారు.

# జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి నిరసన తెలిపిన జనసేన నాయకులు



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

జమ్ము కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడులకు నిరసనగా కూకట్ పల్లి నియోజకవర్గం 5వ ఫేస్ జనసేన పార్టీ కార్యాలయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు . ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్, జనసేన పార్టీ ప్రచార కార్యదర్శి సాగర్. కూకట్పల్లి జనసేన పార్టీ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ లు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లో 28 మంది ఉగ్రవాదుల దాడిలో మరణించడం బాధాకరమని వారందరికీ జనసేన పార్టీ తరఫున నివాళులు తెలియజేస్తున్నామన్నారు. ఉగ్రవాదుల దాడులకు నిరసన తెలుపుతూ వరుసగా మూడు రోజుల పాటు జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టబోతున్నామని, సాయంత్రం క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి మీడియా కోఆర్డినేటర్ కొల్లా శంకర్, భోగాది వెంకటేశ్వరరావు, ఎన్ . నాగేంద్ర ,వేముల మహేష్ , పసుపులేటి ప్రసాద్ పోలిపోయిన శ్రీనివాస్ , పాదం సూర్య, మోహన్ , నవీన్ , క్రాంతి, శంకర్రావు, పులగం సుబ్బు , వీర మహిళలు మహిళలు అనిత గాలి, యార్ల శిరీష , తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

## రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే.. ఎమ్మెల్యే కృష్ణారావు

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శేర్లింగంపల్లి, కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు .. కార్పొరేటర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. 27న వరంగల్లో జరుగు బిఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వచ్చేలా.. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పరిపాలనను ప్రజలకు వివరించి.. బిఆర్ఎస్ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో ఎంతోమంది నిరుపేదలకు సంక్షేమ పథకాలు ద్వారా లబ్ది పొందామో ..రైతులకు జరిగిన మేలు గురించి అన్ని వివరించి ప్రజలకు తెలిసేలా చేయాలని, ప్రజలందరూ కూడా స్వచ్ఛందంగా తరలివచ్చేటట్లు వారికి గత ప్రభుత్వ పరిపాలన విధానాన్ని... నేడు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను తెలపాలని సూచించారు. అలాగే సభకు వచ్చిన వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంచినీరు, భోజన సదుపాయం నాయకులు, కార్యకర్తలు దగ్గరుండి చూసుకోవాలని ఎండలు తీవ్రత అధికంగా ఉండటం వల్ల మంచినీటి సదుపాయంకు అంతరాయం కలగకుండా.. ఎటువంటి ఇబ్బంది ఉన్నా నేరుగా తనకి ఫోన్ చేయాలని తెలిపారు... ఈ రజతోత్సవ వేడుకలను ఒక పండగ వాతావరణం గా చేసుకోవాలని.. ఎంతో కష్టపడి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని, గత పది ఏళ్లుగా ఎంతో అభివృద్ధి చేసుకున్న రాష్ట్రం.. నేడు వ్యాపారాలు లేక చెరువులు, ప్రాజెక్టులు ఎండిపోయి భూగర్భ జలాలు అడుగంటిపోయి అటు రైతులకు ఇటు ప్రజలకు ఇబ్బందులు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు..

# రాజనీతి శాస్త్ర విభాగంలో చల్లా స్వప్నకు డాక్టరేట్

**వరంగల్,23ఏప్రిల్,టైమ్స్ ఆఫ్ వార్త:**

కాకతీయ యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ విభాగంలో పరిశోధకురాలు చల్లా స్వప్నకు డాక్టరేట్ లభించింది. ఆసరా పథకయ-గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలో దాని అమలు అన్న అంశంపై చేసిన వివరణాత్మక పరిశోధనకు కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటిస్తున్నట్లు కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కె.రాజేందర్ తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ కి చెందిన రాజనీతి శాస్త్ర విభాగం ప్రొఫెసర్ వి.రామచంద్రం పర్యవేక్షణలో చల్లా స్వప్న పరిశోధన చేశారు. వరంగల్ నగరానికి చెందిన చల్లా స్వప్న తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్, కళాశాలలో సివిక్స్ పిజిటిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టరేట్ సాధించిన చల్లా స్వప్న కు యూనివర్సిటీ ప్రొఫెసర్లు, పరిశోధకులు, సహెూద్యోగులు అభినందనలు తెలిపారు.



PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. APTEL/2007/22828 CELL: 9705506999



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
24-04-2025
10

# భూ భారతి చట్టంపై ప్రజలకు అవగాహన సదస్సు

- స్రన్నబియ్యం పంపిణీలో దేశానికే ఆదర్శం తెలంగాణ ప్రభుత్వం
- భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతాం
- ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు

వర్ధన్నపేట,23ఏప్రిల్,టైమ్స్ ఆఫ్ వార్త:



భూ భారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంపై వర్ధన్నపేట, పర్వతగిరి మండలాలలో నిర్వహించిన రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమానికి కలెక్టర్ సత్య శారద దేవి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజులు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఇందిరమ్మ ఇండ్లు, కళ్యాణ లక్ష్మి లబ్ది దారులకు చెక్కులు అందించారు. బుధవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఏబీఎస్ ఫంక్షన్ హాల్ లో, పర్వతగిరి మండలం కేంద్రంలోని పిఏసీఎస్ భవనంలో రైతులు, ప్రజలకు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం భూభారతి- నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ... భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన భూ భారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్థకత ఏర్పడుతుందన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి దేశానికే రోల్ మోడల్ అని అన్నారు. పర్వతగిరి



మండల కేంద్రంలో చెనిమాల పుష్ప నర్సయ్య సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్.నాగరాజు భోజనం చేశారు. అన్నదాత సుఖీభవ అని దీవిస్తూ తనకు భోజనం వడ్డించిన దంపతులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా చీరను బహుమానంగా సమర్పించి, ఇంటి ఆడపడుచులాగా వారికి కట్నం పెడుతూ శాలువాతో సన్మానించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని అన్నారు. రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్నబియ్యాన్ని సరఫరా చేస్తున్నామని, ఈ పథకం పేదల గుండెల్లో స్థిరస్థాయిగా నిలుస్తుందన్నారు. సన్నబియ్యం సరఫరాలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ లు విజయ్ సాగర్, వెంకటస్వామి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ గ్రామాల రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పహల్గాం ఘటన దుర్మార్గపు చర్య

ఉగ్రదాడి చాలా బాధాకరం..డాక్టర్ వన్నాల వెంకటరమణ

వరంగల్,ఏప్రిల్ 23,టైమ్స్ ఆఫ్ వార్త:



జమ్ము కాశ్మీర్ పహల్గాం లో జరిగిన ఉగ్ర దాడి చాలా బాధాకరమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ తీవ్రంగా ఖండించారు. బుధవారం డాక్టర్ వన్నాల వెంకటరమణ పహెల్గాం లో జరిగిన ఉగ్రదాడిపై స్పందించి, ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఉగ్రవాదులు జరిపిన నరమేధానికి 27 మంది మృతి చెందడమే కాక పదుల సంఖ్యలో పర్యాటకులు గాయపడ్డారని వన్నాల వెంకటరమణ ఆవేదన వ్యక్తం చేశారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు హిందువులను లక్ష్యంగా చేసుకుని సాధారణ పౌరులను పొట్టన పెట్టుకోవడం దుర్మార్గపు చర్య అని వన్నాల వెంకట రమణ దుయ్యబట్టారు.బైసరిన్ వ్యాలిని సందర్శించడానికి పర్యాటకులను టార్గెట్ చేసుకుని విచక్షణారహితంగా కాల్పులు జరిపిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని వన్నాల వెంకట రమణ కోరారు.ఉగ్ర దాడిలో మరణించిన కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం అల్లరిమూకలను మట్టుపెట్టడానికి కఠిన చర్యలు తీసుకోవాలని వెంకట రమణ కోరారు.జమ్ము కాశ్మీర్ ప్రశాంత వాతావరణం నెలకొన్న తరుణంలో ఉగ్రవాదులు దాడులకు పాల్పడిన సంఘటన యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది వన్నాల వెంకట రమణ ఆవేదన వ్యక్తం చేశారు.

# నేడు ఘనంగా ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ భూమయ్య 5వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



భిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన టైమ్స్ అఫ్ వార్త జర్నలిస్ట్ వంగూరు వెంకటేష్ కుమార్, వారి యొక్క తండ్రివంగూరు భూమయ్య అటవీ శాఖలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గాఆయన చేసిన సేవలను గుర్తు గడిచిన ఆశయాలు, జ్ఞాపకాలు మనసులో ప్రతిక్షణం ప్రతి దినం మిగులుతూనే ఉన్నాయని ఎల్లప్పుడూ చిరంజీవి మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని కుటుంబ సభ్యులు ప్రార్థించారు. ఈ కార్యక్రమం లో కుమారులు-కోడళ్ళు వంగూరు వెంకటేష్ కుమార్, వరలక్ష్మి కీర్తి,శేషులు, వంగూరు తిరుపతి కుమార్ క్రీస్తు ,శేషులు మంజుల, రాజేష్ కుమార్, సంతోష్ కుమార్, అనూష, మనుమరాలు, భార్గవి, భానుప్రియ, భావజ్ఞ, భవిష్య, మనుమడు వంగూరు సాయిచరణ్, భానుప్రసాద్, నవీన్ నివాళులర్పించారు.

# పంటలకు రక్షణగా గ్రామ సింహాలు..

- శునకాలతో పహార కాస్తున్న రైతులు..
- క్రోతుల సమస్య పరిష్కరించాలని రైతుల విన్నపం...

వర్ధన్నపేట,ఏప్రిల్ 22,టైమ్స్ఆఫ్ వార్త:

మండలంలోని కట్ర్యాల గ్రామంలో కోతుల బెడద రైతుల పాలిట శాపంగా మారింది. కోతుల బారి నుంచి పంటలను కాపాడుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. గ్రామ శివారులోని డీ ఫ్లోరైడ్ వాటర్ ప్రాజెక్టు నిర్వహణలో లేకపోవడంతో పడవ బడి కోతులకు ఆవాసంగా మారింది. దీంతో కోతులు అక్కడే బసచేస్తూ చుట్టుపక్కల ఉన్న మామిడి, మొక్కజొన్న, కూరగాయలు పంట చేల మీద పడి ధ్వంసం చేస్తూ రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.



దూబర్ల ప్రసాద్.. స్థానిక మామిడి రైతు



మీస రమేష్ రైతు

పంటలను కాపాడుకునేందుకు స్థానిక రైతులు



కుక్కలతో పహారకాస్తు రోజంతా పంట పొలాల వద్ద ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. పలుమార్లు కోతులు తమపై దాడికి దిగతూ గాయపరుస్తున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ గ్రామంలో ఉన్న కోతుల సమస్యను పరిష్కరించాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

# మోసం చేసిన గల్ఫ్ ఏజెంట్‌పై ఎడపల్లి పోలీసులకు పిర్యాదు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామానికి చెందిన కొంతమంది యువకులను గల్ఫ్ దేశానికి పంపిస్తానని చెప్పి ఓ వ్యక్తి రూ. 3లక్షల 10వేలు వసూలు చేసాడని తీరా చూస్తే గల్ఫ్ లో ఉద్యోగం లేదని తమని మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎడపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. నిజామాబాదు జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామానికి చెందిన షేక్ అఖిల్ అనే యువకుడు వృత్తిరీత్యా ఆటో నడుపుతూ ఉండేవాడు. ఈ క్రమంలో హైదరాబాద్ కు చెందిన ఎండి హాజీ అనే గల్ఫ్ ఏజెంట్ తన బావమరిది అయిన షేక్ ముక్తార్ ద్వారా పరిచయం అయ్యాడని,మంచి వేతనంతో ఉద్యోగాలు ఉన్నవని నమ్మబలికి గల్ఫ్ దేశానికి ఉపాధి నిమిత్తం పంపిందుకు తనతో పాటు జాన్కంపేట గ్రామానికి చెందిన మరో ఐదుగురి వద్ద కలిపి గల్ఫ్ ఏజెంట్ఎం డి హాజీ కి రూ. 3లక్షల 10వేలు చెల్లించడం జరిగిందని తెలిపారు. అయితే తమకంటే ముందు ఇదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులను గల్ఫ్ దేశానికి పంపగా అక్కడ ఉపాధి లేక గత రెండు నెలలుగా ఇబ్బందుల పాలవుతున్నారని తెలిసి తమ డబ్బులు తమకు ఇవ్వాలని కోరగా సమాదానం లేదని తాము మోసపోయామని తెలిసి మంగళవారం ఎడపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు.

# ఇంస్టాగ్రామ్ లో పరిచయం.. ఆపై పెళ్లి.. యువకునిపై పిర్యాదు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఇన్స్ట్రాగ్రామ్‌లో ఓ యువకుడికి ఓ మైనర్ బాలిక పరిచయమైంది. అది కాస్త ప్రేమగా మారింది. ఇద్దరు మధ్య ప్రేమ చిగురించడంతో ఆమైనర్ బాలికను యువకుడు తీసుకెళ్లిపోయాడు.జిల్లాలు వేర్వేరు కావడంతో ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఏర్పడ్డ పరిచయం ప్రేమగా మారింది.అదికాస్త ఇంట్లో చెప్పకుండా యువకుడితో వెళ్లే వరకు వచ్చింది.ఈ ఘటన ఎడపల్లి మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా నాగపురి గ్రామానికి చెందిన మాంగోల్ నరేష్ అనే యువకుడు (32)ఎలక్ట్రీషియన్ పనులు చేస్తుంటాడు. ఈక్రమంలో నరేష్ ఇన్స్ట్రాగ్రామ్‌లో నిజామాబాదు జిల్లా ఎడపల్లి మండలంలోని ఒక గ్రామానికి చెందిన ఓ మైనార్ బాలికతో పరిచయం ఏర్పడింది. పరిచయం కాస్త ప్రేమగా మారింది.ఇద్దరు ఇన్స్ట్రాగ్రామ్‌లోనూ, ఫోన్‌ల్లోనూ ఛాటింగ్ చేసుకోవడం,తరచూ మాట్లాడుకోవడం జరిగేది. తనకు విద్యుత్ శాఖలో ఉన్నత స్థానంలో ఉద్యోగం ఉందని నమ్మబలికి ఈనేపథ్యంలో తనను పెళ్లి చేసుకోవాలని చెప్పాడని అయితే ఆబాలిక అడ్డుచెప్పడంతో బలవంతంగా 2023 నవంబర్ నెలలో నరేష్ తన కూతురును జాన్కంపేట్ శివారులోని లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో పెళ్లి చేసుకొని తన ఇంటికి తీసుకెళ్లాడని తెలిపారు.ఈ క్రమంలో ఆ మైనర్ బాలికపై శరీరకంగా మానసికంగా బాధించాడని, అలాగే బాలిక వద్దగల 4తులాల బంగారం,20వేల రూపాయలు నరేష్ తీసుకొన్నాడని తెలిపారు.ఈ క్రమంలో రెండున్నర నెలల తర్వాత తన కూతురు ఇంటికి చేరుకొందని.అయితే ప్రెగ్నెన్సీ టెస్ట్ లో పాజిటివ్ రావడంతోఆమెను నరేష్ వద్దకు పంపారు. అయితే ఆ బాలికతో న్యూడ్ వీడియోల్లో నటించమని నరేష్ ఒత్తిడి తీసుకురావడంతో ఒప్పుకోని తన కూతురును కొట్టడం ప్రారంభించాడని,దీంతో 2024 అక్టోబర్ నెలలో ఇంటికి తిరిగివచ్చిందని తెలిపారు.ఈ మేరకు ఇటీవల ఓ మగ బిడ్డకు జన్మనిచ్చిందని అయితే నరేష్ తిరిగి వస్తాడని చూసిన వారికి నిరాశ ఎదురుకావడంతో తాము మోసపోయామని గ్రహించి ఎడపల్లి పోలీసులకు నరేష్ పై పిర్యాదు చేశారు.

# పహాల్గామ్ దాడిలో మరణించిన వారికి నివాళులు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



జమ్మూ కశ్మీర్ లోని పహల్గామ్ వ్యాలీలో ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ బుధవారం ఎడపల్లి మండల కేంద్రంలోని ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు కందగట్ల రాంచందర్ మాట్లాడుతూ.. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ అయిన లష్కరే తోయిబా,దాని అనుబంధ సంస్థ టీఆర్ఎఫ్ ఉగ్రవాదులు పర్యాటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. ఉగ్ర మూకలు పర్యాటకుల మతం,గుర్తింపు కార్డులు అడిగి మరీ చంపడం తీవ్రంగా పరిగణించాలని,భారత దేశం అన్ని మతాలను,ధర్మాలను గౌరవించే దేశం అని తెలియజేశారు.భారత దేశంలో ఉన్న హిందువులు ఇక్కడ ఉన్న వారిని గుర్తింపు కార్డులు అడిగి లష్కరే తోయిబా ఉగ్ర మూకలు చేసినట్టు చేస్తే ఇక్కడ ఒక్కడు కూడా మిగలడని హెచ్చరించారు.ఇకనైనా పాకిస్థాన్ దొంగ చాటు దెబ్బతీయడం,కాల్పులు ఆపాలని దమ్ము ధైర్యం ఉంటే ఎదురుగా వచ్చి నిలబడి పోరాడాలని సవాల్ విసిరారు.ఉగ్రవాద దాడిలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్,మండల పార్టీ ఉపాధ్యక్షులు నాయిని లక్ష్మణ్ గౌడ్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్,యువ మోర్చా అధ్యక్షులు మోస్రా సాయి కుమార్ బూతు అధ్యక్షులు కట్కం అరుణ్,కట్కం సుధాకర్,గడ్డం అమర్, రాకేష్, గంగాధర్, రాజు, నాయకులు ప్యాట గంగాధర్ ,కేదారనాథ్,బట్టు రాజు,శ్రీనివాస్ యాదవ్,ద్యాకం సాయిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# దూపల్లిలో ఆరుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్

రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న స్థావరంపై రెంజల్ పోలీసులు దాడి చేసి ఆరుగురు పేకాట రాయుళ్లను అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామ శివారులోని కల్లుబట్టి వద్ద ఖాళీ స్థలంలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు బుధవారం మధ్యాహ్నం రెంజల్ ఎస్సై చంద్ర మోహన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది కలిసి దాడి నిర్వహించగా ఆరుగురు పేకాట రాయుళ్లను పట్టుకోవడం జరిగిందన్నారు.వారి వద్ద నుండి పేకాట ముక్కలు,11,820 రూపాయల నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్ర మోహన్ తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించేవారిపై,అలాగే పేకాట ఆడేవారిపై కఠిన చర్యలు తీసుకొంటామన్నారు.

# పట్టణ శివారులోని డంపింగ్ యార్డ్ వేబ్రిడ్జి సీజ్..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్





బోదన్ పట్టణ శివారులోని పండుఫారం వద్ద డంపింగ్ యార్డులో గల బయోమైనింగ్ లోని వేబ్రిడ్జ్ మిషన్ ను జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారులు బుధవారం సీజ్ చేశారు. వేబ్రిడ్జ్ మిషన్ లో తూకల్లో పొరపాట్లు జరుగుతన్నాయని ఫిర్యాదు రావడంతో తూనికలు కొలతల జిల్లా అధికారి సుజాత్ అలీ తనిఖీ నిర్వహించారు. వేబ్రిడ్జిని పరిశీలించి విచారణ చేపట్టగా, తూకాల్లో తేడాలు ఉన్నట్లు తెలిందని జిల్లా అధికారి సుజాత్ అలీ తెలిపారు. జిల్లా అధికారి వెంట తూనికలు కొలతల అధికారులు. సిబ్బంది ఉన్నారు.

# నాగారం పోలీస్ స్టేషన్ పరిశీలించిన జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్

టైమ్స్ అఫ్ వార్త, నాగారం



పోలీస్ స్టేషన్లో సాధారణ తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ నాగారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందితో మాట్లాడారు. సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి సలహాలు సూచనలు చేసినారు. మండల పరిధిలో ఎలాంటి అవాంఛను సంఘటనలు జరగకుండా ముందస్తు సమాచారం సేకరిస్తూ ఇబ్బంది ఇంటలిజెన్స్ తో పనిచేయాలని తెలి పారు. పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న పలు రికార్డులను పరిశీలించారు. ఐలాండ్ ఫిర్యాదులు పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులకు భరోసా కల్పించాలని దర్యాప్తు చేసి బాధితులకు పోలీస్ శాఖ పై నమ్మకం కలిగించాలని ఆదేశించారు. ఇసుక రవాణాకు సంబంధించి ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఇసుక అక్రమ రవాణా చేసే వాహనదారులపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎస్పీ వెంట సూర్యాపేట డివిజన్ డిఎస్పి పార్థసారథి, CI రఘువీర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

గురువారం,
24-04-2025



# 'పాక్‌కు 'పంచ్'.. ఆ దేశ పౌరులకు వీసాలు రద్దు

(మొదటి పేజీ తరువాయి)..



అందుకు ప్రేరేపించినవారిని తీవ్రంగా శిక్షించేంతవరకూ విశ్రమించకూడదని సమావేశం నిర్ణయించింది. పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని త్రివిధ దళాలకు సూచించింది. కాగా.. పహల్గాం ఉగ్రదాడిపై గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కూడా ఈ భేటీలో నిర్ణయించారు. సీసీఎస్ సమావేశం ముగిసిన అనంతరం.. అందులో తీసుకున్న కీలక నిర్ణయాల గురించి విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీడియాకు వెల్లడించారు. అవేంటంటే.. ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో 1960లో కుదుర్చుకున్న సింధు జలాల ఒప్పందం అమలు నిలిపివేత. ఈ నిర్ణయంతో.. సింధు, దాని ఉపనదులైన జీలమ్, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్ నుంచి పాకిస్థాన్‌కు నీటి సరఫరాను ఆపేస్తారు. సీమాంతర ఉగ్రవాదానికి మద్దతును పాక్ విశ్వసనీయంగా, కచ్చితంగా నిలిపివేసేదాకా ఈ ఒప్పందం అమలు కాదని భారత్ ప్రకటించింది. వాఘా-అట్టారీ వద్ద ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్ట్ తక్షణ మూసివేత. సరైన పత్రాలతో ఆ దారి గుండా ఇప్పటికే భారత్‌లోకి ప్రవేశించినవారు మే1లోపు అదే మార్గంలో వెళ్లిపోవాలని ఆదేశించింది. సార్క్ వీసా మినహాయింపు పథకం కింద పాక్ జాతీయులకు భారత్‌లోకి ప్రవేశం నిషిద్ధం. ఇప్పటికే అలా వచ్చినవారి వీసాలు రద్దయిపోతాయి. ఈ మినహాయింపు కింద భారత్‌లో ఉన్న పాక్ జాతీయులందరూ 48 గంటల్లోగా దేశం విడిచి వెళ్లిపోవాల్సి ఉంటుంది. న్యాయమూర్తులు, చట్టసభల సభ్యులు, సీనియర్ అధికారులు, వాణిజ్య ప్రముఖులు, పాత్రికేయులు, క్రీడా ప్రముఖులు.. ఇలా 24 కేటగిరీలకు చెందిన ప్రముఖులు సార్క్ దేశాల మధ్య వీసా రహిత ప్రయాణం చేసేందుకు వీలుగా 1992లో ఈ పథకాన్ని ప్రారంభించారు. దీని కింద.. ఆయా కేటగిరీలకు చెందిన ప్రముఖులకు వారి వారి దేశాలు ఏడాది వ్యాలిడిటీ ఉన్న ప్రత్యేక వీసా స్టికర్ ఇస్తాయి. ఆ స్టికర్ ఉంటే సార్క్ దేశాలకు వారు సంప్రదాయ వీసా లేకుండానే ఎన్నిసార్లయినా రావొచ్చు, పోవచ్చు. పాకిస్థానీ హైకమిషన్‌లో ఉన్న రక్షణ, సైనిక, నౌకా దళ, వైమానిక దళ సలహాదారులందరినీ అవాంఛిత వ్యక్తులుగా (పర్సొనా నాన్ గ్రేటా) ప్రకటించింది. వారం రోజుల్లోగా వారంతా తమ దేశానికి తిరిగి వెళ్లిపోవాలని ఆదేశించింది. అలాగే.. ఇస్లామాబాద్‌లో ఉన్న భారత హైకమిషన్‌లోని రక్షణ, సైనిక, నౌకా దళ, వైమానిక దళ సలహాదారులందరినీ భారత్ ఉపసంహరించుకుంది. ఆ పోస్టులన్నీ రద్దు చేసింది. రెండు దేశాల్లోని హైకమిషన్లలో సిబ్బంది సంఖ్యను 55 నుంచి 30కి తగ్గించింది. మే 1 నుంచి ఈ నిర్ణయం అమలు కానుంది.






జమ్మూ కాశ్మీర్ పహల్ గామ్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడి అమానవీయం. ఉగ్రవాదుల కాల్పులలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, అదేవిధంగా గాయపడిన వారు తొందరగా కోలుకోవాలని ప్రార్థించారు. ఈ శోకసముద్రంలో సంతాప సూచికంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్, యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నల్లబ్లాడ్జీలు ధరించి నిర్వహించారు.

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

## ఎస్ఆర్ఎన్ కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన పోచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ ఎస్ ఆర్ ఎన్ కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం 24వ తేదీన జరగనున్న ఎస్ ఆర్ ఎన్ కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసినటువంటి మీడియా సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ శ్రీ కాసుల బాలరాజు , పోచారం సురేందర్ రెడ్డి . ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ....1994వ సంవత్సరంలో నేను ఎమ్మెల్యే అయిన తర్వాత ఈ ప్రాంత ప్రజలు, నాయకుల కోరిక మేరకు ఈ ప్రాంతంలో డిగ్రీ కళాశాల తీసుకురావాలని, అప్పుడు ఉన్న ఉమ్మడి జిల్లాలో నిజామాబాద్, కామారెడ్డిలో మాత్రమే రెండు డిగ్రీ కాలేజీలు ఉన్నాయి, ఈ ప్రాంతంలో డిగ్రీ కాలేజీ అవసరముందని అప్పటి సీఎం దృష్టికి తీసుకువెళ్లి ఒక సంవత్సరం పాటు కష్టపడితే 17/10/1997 లో కాలేజీ శాంక్షన్ జీవో ఇచ్చారు, 28 ఆగస్టు 1998 లో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా కాలేజీని ప్రారంభించుకున్నాం.ఈ కాలేజీ జీవో వచ్చిన తర్వాత స్థలం కోసం చూస్తుండగా అప్పట్లో ఈ స్థలంలో శ్రీ రామ్ నారాయణ కేడియా ఫ్యాక్టరీ ఉండేది కాలేజీ గురించి వారికి తెలవగానే వారి ఫ్యాక్టరీ స్థలం సుమారుగా 12 ఎకరాల స్థలాన్ని ఉచితంగా విరాళంగా ఇచ్చారు అందుకే ఈ కాలేజీకి ఆయన పేరు శ్రీ రామ్ నారాయణ ఖెడియా ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ అని పెట్టుకున్నాం.ఈ కాలేజీ స్థాపింపబడినప్పటి నుండి ఈ కాలేజీలో పనిచేసిన అధ్యాపకులు ప్రిన్సిపాల్స్ చాలా పట్టుదలతో పని చేశారు.ఇప్పుడు ఈ కాలేజీలో 42 మంది టీచింగ్ స్టాఫ్, 19 మంది నాన్ టీచింగ్ స్టాఫ్, మూడు కంప్యూటర్ ల్యాబ్స్, 12 సైన్స్ ల్యాబ్స్, 52 క్లాస్ రూమ్ లతో అన్ని హంగులతో కొనసాగుతుంది.ఈ కాలేజీ ఏర్పాటు చేసిన సంకల్పం ఏమిటంటే ఈ ప్రాంత పేద మరియు మధ్య తరగతి కుటుంబాల కోసం ఏర్పాటు చేసుకున్నాం.ఈ కాలేజీ ఏర్పాటు చేసిన నుండి గత సంవత్సరం వరకు 13,050 మంది పట్టభద్రులు అవుతే అందులో సుమారు పదివేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగస్తులు ఉన్నారు, మిగతా మూడు వేల మంది ప్రైవేట్ రంగాలలో రాణిస్తున్నారు. ఈ కాలేజీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఇప్పటితో ఆగకుండా గోల్డెన్ జూబ్లీ, ప్లాటినం జూబ్లీ, డైమండ్ జూబ్లీలతో కొనసాగాలని ఈ పరంపర భవిష్యత్తులో ఉండే నాయకులు,అధ్యాపకులు, విద్యార్థులు కష్టపడి శ్రమించి ఈ కాలేజీ పేరును ఇంకా అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లాలని కోరుకుంటున్నాను.ఈ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఎల్లుండి అనగా 24 ఉదయం 10:00 నుండి ప్రారంభించుకొని మధ్యాహ్నం వరకు భోజనం అనంతరం కార్యక్రమం ముగింపబడుతుంది. ముఖ్యంగా ఈ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఈ కాలేజీలో విద్యను అభ్యసించి వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థుల కోసం మీరు ఎక్కడున్నా తప్పకుండా ఈ కార్యక్రమానికి వచ్చిఈవేడుకలనువిజయవంతం చేయవలసిందిగా కోరుకుంటున్నాను. ఎందుకంటే ఈ కాలేజీకి ఇంత మంచి పేరు, ప్రతిష్ట వచ్చిందంటే అది కేవలం మీ మేధస్సు మీ క్రమశిక్షణ అధ్యాపకులు చెప్పింది అమలు చేయడం వల్లే మీరు ఉన్నత స్థాయిలో ఉన్నారు, మీ అనుభవాలను ఇప్పటి విద్యార్థులతో పంచుకొని ఈ వేడుకలను విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాలేజ్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, పూర్వ విద్యార్థులు, సి డి సి కమిటీ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## టిపిసిసి ప్రక్షాళన

(మొదటి పేజీ తరువాయి)..


అధ్యక్షుడి ఎంపికకు ఐదు పేర్లు సూచించాలని, బ్లాక్ కాంగ్రెస్‌కు ముగ్గురి పేర్లను సూచిస్తూ పిసిసికి నివేదిక ఇవ్వాలని పరిశీలకులను ఆమె ఆదేశించారు. ఆయా జిల్లాలు, నియోజకవర్గాల్లో ప్రభుత్వ పనితీరు, పార్టీ పనితీరును పరిశీలకులు జాగ్రత్తగా గమనించాలని ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఇస్తూ పార్టీని పటిష్ట పరచాలని మీనాక్షి నటరాజన్ ఆదేశించారు. అయితే, ఏప్రిల్ 25 నుంచి 30 జిల్లా స్థాయి సమావేశాలు, మే 4వ తేదీ నుంచి 10వ తేదీ వరకు అసెంబ్లీ, బ్లాక్ లెవల్ మీటింగ్, మే 13వ తేదీ నుంచి 20వ తేదీ మండల స్థాయి సమావేశాలు నిర్వహించాలని ఆమె ఆదేశించారు.



# త్వరలో టిపిసిసి పూర్తిస్థాయి కార్యవర్గం

- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్
- జిల్లాల వారీగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నియమాకానికి ఏఐసిసి కసరత్తు

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని సంస్థగతంగా బూత్ స్థాయి నుండి ప్రక్షాళన చేసిన కు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ సంస్కరణలు చేపట్టేందుకు నడుం బిగించారు. పార్టీ సంస్థ గతంగా బలంగా ఉంటేనే గ్రామస్థాయి కార్యకర్తలు బాధ్యతాయుతంగా పార్టీ కోసం కృషి చేస్తారని ఆమె అభిప్రాయపడుతున్నారు. ఈ మేరకు బుధవారం ఏర్పాటు చేసిన రాష్ట్ర పరిశీలకుల సమావేశంలో స్పష్టం చేశారు. ముఖ్యంగా 2017 నుండి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలంగా పనిచేసిన వాళ్లకే కాంగ్రెస్ కమిటీలలో ప్రాతినిధ్యం వహిస్తారని సూచించారు. వలసదారులకు లోపాయికర్గా స్పష్టమైన సందేశాలిస్తూనే షాకులు ఇస్తున్నారు. వచ్చి రాగానే సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ వ్యవహారాలపై ప్రాంతాలవారీగా నాయకులతో అభిప్రాయాలు తీసుకుంటూ ముందు సాగిపోతున్నారు. కాంగ్రెస్ సిద్ధాంతం.. సంస్థగతంగా కాంగ్రెస్ పార్టీనీ సంస్థ గతంగా సంస్కరణలతో చోటు చేసుకుంటే కానీ పార్టీ బలంగా ఉంటుందన్న విషయాలను కాంగ్రెస్ పార్టీ నాయకత్వం చిత్త శుద్ధితో ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని అంటున్నారు.
భారతీయ జనతా పార్టీ ఆలోచన విరుద్ధంగా భారత దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సమర్థవంతంగా కుల గణన చేసి 42% బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చట్టం చేసి కేంద్రం పంపడం చారిత్రాత్మకమైన విషయమని ప్రతి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆలోచించాలని ఆమె కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న విప్లవాత్మకమైన పథకాలను గ్రామస్థాయి నుండి ప్రచారం జరగాలంటే, ప్రజల్లో విస్తృతంగా ప్రచారం జరిగితేనే కాంగ్రెస్ పార్టీ బలంగా మనుగడ సాధిస్తుందని ఆమె అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో టిపిసిసిని పూర్తిస్థాయి కార్యవర్గాన్ని నియమించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. అందులో భాగంగా జిల్లాల వారీగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను నియమించేందుకు ఒక నివేదికను ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ కి పంపినట్లు విశ్వసనీయ సమాచారం.

### జిల్లాల వారీగా ఏఐసిసికి డిసిసి అధ్యక్షుల పేర్లను పంపినట్లు విశ్వసినీయమైన సమాచారం.

1. యాదాద్రి భువనగిరి జిల్లా నుండి పోతున్న ప్రమోద్ కుమార్, డాక్టర్ కుడుతుల నగేష్.
2. అదిలాబాద్ జిల్లా నుండి కంది శ్రీనివాస్ రెడ్డి, నరేష్ యాదవ్.
3. మంచిర్యాల నుండి శ్రీమతి కొక్కిరాల సురేఖ.
4. నిర్మల్ జిల్లా నుండి బోసుల నారాయణరావు పటేల్.
5. కొమరం భీమ్ ఆదిలాబాద్ జిల్లా నుండి రావి శ్రీనివాసరావు, అజ్మీర శ్యాం నాయక్, దుర్గం భాస్కర్
6. కరీంనగర్ జిల్లా నుండి వడ్డీడాల ప్రణవ్, పత్తి కృష్ణారెడ్డి, సత్తు మల్లేష్, ఎం.రోహిత్ రావు.
7. జగిత్యాల జిల్లా నుండి కె సుజిత్ రావు
8. పెద్దపల్లి జిల్లా నుండి ఎం ఎస్ రాజ్ ఠాగూర్
9. రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి సంగీతం శ్రీనివాస్
10. నిజామాబాద్ జిల్లా నుండి అరికెల నర్సారెడ్డి
11. కామారెడ్డి జిల్లా నుండి శ్రీశైలం శ్రీనివాసరావు
13. హనుమకొండ జిల్లా నుండి బత్తిని శ్రీనివాస్, ఇవి శ్రీనివాసరావు, పింగళి వెంకటరామిరెడ్డి.
14. వరంగల్ జిల్లా నుండి నమిడాల శ్రీనివాస్, గోపాల్ నవీన్ రాజ్, ఎనకాల వెంకటరామిరెడ్డి, శ్రీమతి కె.రవి రెడ్డి.
15. జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి అయిదు ప్రకాష్ రెడ్డి.
16. జనగాం జిల్లా నుండి శ్రీమతి సింగాపురం ఇందిర, మొగుళ్ల రాజిరెడ్డి, శ్రీమతి లకావత్ ధన వనిత, మనసాంపల్లి లింగాజీ.
17. సంగారెడ్డి జిల్లా నుండి ఉజ్వల్ రెడ్డి (జహీరాబాద్) అనంతకృష్ణ (డబ్లు. పి)
18. మెదక్ జిల్లా నుండి ఆవుల రాజిరెడ్డి, కె.సుప్రభాత రెడ్డి
19. సిద్దిపేట జిల్లా నుండి బండారు శ్రీకాంత్ చెర్కు శ్రీనివాస్ రెడ్డి, గంప మహేందర్, బొంగునూరి యాదగిరి, ఆతు ఇమామ్, గూడూరు శ్రీనివాస్, ఏ ప్రవీణ్ రెడ్డి.
20. వికారాబాద్ జిల్లా నుండి శ్రీమతి కాల్వ సుజాత
21. మేడ్చల్ మల్కాజ్గిరి నుండి కూన శ్రీశైలం గౌడ్, నర్సారెడ్డి భూపతిరెడ్డి, తోటకూరు విశేష యాదవ్, సత్యం శ్రీరంగం
22. రంగారెడ్డి జిల్లా నుండి, దీప భాస్కర్ రెడ్డి, శ్రీమతి పారిజాత నర్సింహారెడ్డి, భీమ భరత్, యోగేశ్వర్ రెడ్డి.
23. మహబూబ్ నగర్ జిల్లా నుండి ఎస్ఏ.వినోద్ కుమార్
24. వనపర్తి జిల్లా నుండి సంజీవ్ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, కే శ్రీనివాస్ రెడ్డి.
25. జోగులాంబ గద్వేల్ నుండి శ్రీమతి సరిత, తిరుపతయ్య
26. నాగర్ కర్నూల్ జిల్లా నుండి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ
27. సూర్యాపేట జిల్లా నుండి చకిలం రాజేశ్వరరావు, పటేల్ రమేష్ రెడ్డి, ఏ గ్యాన సుందర్.
28. మహబూబా బాద్ జిల్లా నుండి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, శ్రీమతి నునావత్ రాధా, పున్న కైలాషా నేత

ఇదిలా ఉండగా మంచిర్యాల జిల్లా, పెద్దపల్లి జిల్లా, కామారెడ్డి జిల్లా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నాగర్ కర్నూల్ జిల్లా నుండి ప్రస్తుతం కొనసాగుతున్న డిసిసి అధ్యక్షులు కొనసాగే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది, ఎందుకంటే వారి స్థానాల్లో ఇతరుల పేర్లను ప్రతిపాదించినట్లు తెలిసింది.

## మళ్లీ ఓడిన సన్‌రైజర్స్

ఐపిఎల్‌లోముంబై ఇండియన్స్ వరుస విజయాల పరంపరను కొనసాగిస్తోంది. బుధవారం ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన పోరులో ముంబై ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ముంబైకి ఈ సీజన్‌లో ఇది ఐదో విజయం కావడం విశేషం. మరోవైపు హైదరాబాద్ ఆరో ఓటమితో ప్లేఆఫ్ అవకాశాలను మరింత క్లిష్టంగా మార్చుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 143 పరుగులు చేసింది. హెన్రిచ్ క్లాసెన్ 44 బంతుల్లో 9 ఫోర్లు, రెండు సిక్స్‌లతో 71 పరుగులు చేశాడు. అభినవ్ మనోహర్ (43) తనవంతు పాత్ర పోషించాడు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ముంబై 15.4 ఓవర్లలోనే 3 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయం సాధించింది. ఓపెనర్ రోహిత్ శర్మ (70), సూర్యకుమార్ యాదవ్ 40 (నాటౌట్) జట్టును గెలిపించారు.



PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948189066